

MAHANAGAR DINAPATRIKA

మహానగర్

విజయవాడ | సంపుటి : 10 | సంచిక : 283 | పేజీలు : 8 | శుక్రవారం 2 అక్టోబర్ 2026 | వెల : 6-00

సత్యమేవ జయతే

ప్రపంచ ఉద్యాన కేంద్రం

రాయలసీమ రైజింగ్

గౌ॥ కేంద్ర ఆర్థిక మంత్రి

శ్రీమతి నిర్మలా సీతారామన్ గారిచే

గౌ॥ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి

శ్రీ నారా చంద్రబాబునాయుడు

మరియు గౌ॥ ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి

శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గార్ల సమక్షంలో

రాయలసీమ స్వర్ణ భవిష్యత్తు కోసం

రూ.1 లక్ష కోట్ల అభివృద్ధి ప్రణాళికకు శ్రీకారం మరియు

ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ (ISA)కు శంకుస్థాపన

తేదీ & సమయం : అక్టోబర్ 2, 2026, ఉదయం 11 గంటలకు **స్థలం :** బీకే పల్లి, మదనపల్లె, అన్నమయ్య జిల్లా

10 జిల్లాల్లో 201 క్లస్టర్లలో అభివృద్ధి ప్రణాళిక

2029 జూలై నాటికి అదనంగా
6 లక్షల హెక్టార్ల ఉద్యానసాగు లక్ష్యం

మొత్తం 14.41 లక్షల హెక్టార్లలో ఉద్యానసాగు

(ISA) వ్యవసాయ నాయకత్వం, ఆవిష్కరణ &
వాణిజ్యం కోసం ఉత్తమ అంతర్జాతీయ కేంద్రం




9.6 లక్షల మంది రైతులకు ప్రయోజనం

పల్లెల్లో 5,721 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణం

నీటిపారుదల ప్రాజెక్టులతో
9 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు అభివృద్ధి,
4.3 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ

జారీచేసిన వారు: సంచాలకులు, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



రాయలసీమను 'ఫ్రూట్ బౌల్ ఆఫ్ ద వరల్డ్' గా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

నాకౌట్ మ్యాచ్‌లకు రంగం సిద్ధం





విజయవాడ స్పోర్ట్స్, మహానగర్

నగరంలోని మారిస్ స్టెల్లా ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న 51వ సబ్ జూనియర్ జాతీయ బాస్కెట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో బాల, బాలికల విభాగాల నాకౌట్ మ్యాచ్‌లకు రంగం సిద్ధమైంది. ప్రీ క్వార్టర్‌ఫైనల్స్‌లో బాలుర విభాగంలో పంజాబ్--ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్--కేరళ జట్లు తలపడనున్నాయి. బాలికల విభాగంలో ఢిల్లీ--పంజాబ్, పశ్చిమ బెంగాల్--ఒడిశా జట్లు పోటీ పడనున్నాయి. బాలుర క్వార్టర్‌ఫైనల్స్‌లో హర్యానా--ఢిల్లీ, ఉత్తరప్రదేశ్--కర్ణాటక, రాజస్థాన్--పంజాబ్/ఛత్తీస్‌గఢ్ విజేత, మహారాష్ట్ర--కేరళ/మధ్యప్రదేశ్ విజేత మధ్య మ్యాచ్‌లు జరగనున్నాయి. బాలికల క్వార్టర్‌ఫైనల్స్‌లో ఉత్తరప్రదేశ్--మధ్యప్రదేశ్, కేరళ--తమిళనాడు/కర్ణాటక మ్యాచ్ రన్నరప్, పంజాబ్/పశ్చిమ బెంగాల్ విజేత--తమిళనాడు/కర్ణాటక విజేత, మహారాష్ట్ర--పంజాబ్/ఢిల్లీ విజేత మధ్య పోటీలు జరగనున్నాయి. లీగ్ మ్యాచ్‌ల్లో బాలికల విభాగంలో ఉత్తరప్రదేశ్ 51--44తో తెలంగాణపై, మహారాష్ట్ర 64--22తో ఛత్తీస్‌గఢ్‌పై, మధ్యప్రదేశ్ 66--14తో కేరళపై విజయం సాధించాయి. బాలుర విభాగంలో ఉత్తరప్రదేశ్ 84--66తో హర్యానాను, రాజస్థాన్ 96--46తో మిజోరంను, మహారాష్ట్ర 80--34తో జార్ఖండ్‌ను ఓడించాయి. ప్రీ క్వార్టర్‌ఫైనల్స్‌కు అర్హత కోసం జరిగిన నాకౌట్ మ్యాచ్‌ల్లో బాలుర విభాగంలో ఛత్తీస్‌గఢ్ 90--50తో మణిపూర్‌పై, కేరళ 92--74తో ఒడిశాపై గెలిచాయి. బాలికల విభాగంలో ఢిల్లీ 55--47తో రాజస్థాన్‌పై, పశ్చిమ బెంగాల్ 70--31తో జార్ఖండ్‌పై విజయం సాధించాయి.

రూ.4.82 కోట్లతో రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన

విజయవాడ, మహానగర్



పశ్చిమ నియోజకవర్గంలో రూ.4.82 కోట్లతో చేపట్టనున్న ఎండ్ టు ఎండ్ రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే సుజనా చౌదరి గురువారం శంకుస్థాపన చేశారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో ప్రకాశం పంతులు విగ్రహం నుంచి ప్రకాశం బ్యారేజీ వరకు ఇరువైపులా రూ.1.99 కోట్లతో డస్ట్‌ఫ్రీ బీటీ రోడ్డు, 41వ డివిజన్ వాసవి కల్యాణ మండపం రోడ్డులో రూ.48.87 లక్షలు, 45వ డివిజన్ మాదాసు రామారావు వీధిలో రూ.71.26 లక్షలు, 49వ డివిజన్ ఎర్రకట్ట నుంచి సొరంగం వరకు రూ.1.62 కోట్లతో ఎండ్ టు ఎండ్ బీటీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు, పశ్చిమ టీడీపీ ఇన్‌చార్జి బుద్ధా వెంకన్న, మాజీ కార్పొరేటర్లు, కూటమి నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుజనా చౌదరి మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. విద్య, వైద్య రంగాల బలోపేతానికి ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయం నిరంతరం అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఈఈ శ్రీనివాస్, డీఈ పురుషోత్తం, ఏఈలు రాజేష్, మార్క్ జాస్మీన్, జనార్ధన్, మాజీ కార్పొరేటర్లు యేదుపాటి రామయ్య, బుల్లా విజయ్‌కుమార్, పత్తి నాగేశ్వరరావు, మహాదేవు అప్పాజీరావు, మరుపిళ్ల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

పీఆర్సీ చైర్మన్ నియామకంపై ఏపీ ఎన్జీవో సంఘం హర్షం

విజయవాడ, మహానగర్

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల కోసం ఏర్పాటు చేసిన 12వ వేతన సవరణ సంఘం (పీఆర్సీ) చైర్మన్‌గా విశ్రాంత ఐఏఎస్ అధికారి దినేష్ కుమార్‌ను ప్రభుత్వం నియమించడంపై ఏపీ ఎన్జీవో సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎ. విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి డి.వి. రమణ హర్షం వ్యక్తం చేశారు. దినేష్ కుమార్ నియామకంతో వేతన సవరణ ప్రక్రియ ముందుకు సాగేందుకు మార్గం సుగమమైందని విద్యాసాగర్ తెలిపారు. గతంలో పీఆర్సీ చైర్మన్‌గా నియమితులైన డా. మన్మోహన్ సింగ్ రాజీనామా అనంతరం ఖాళీగా ఉన్న పదవిని ప్రభుత్వం భర్తీ చేయడం ఉద్యోగుల వేతన సవరణకు ప్రాధాన్యతనిచ్చినట్లు భావిస్తున్నామని పేర్కొన్నారు. సెప్టెంబర్ 5న ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలకు 25 రోజుల్లోనే ఉత్తర్వులు జారీ చేయడం అభినందనీయమని, ఉద్యోగుల సమస్యలపై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి సంఘం తరఫున కృతజ్ఞతలు తెలిపారు. వేతన సవరణతో పాటు ఇతర సమస్యల పరిష్కారానికి ఏపీ ఎన్జీవో సంఘం, ఏపీ జేఏసీ నిరంతరం ప్రభుత్వంతో చర్చిస్తూ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాయని చెప్పారు. పీఆర్సీ ప్రక్రియలో ఉద్యోగుల నుంచి వినతులు స్వీకరించడం, అవసరమైన సమాచారాన్ని సేకరించడం, పరిశీలన తదితర ప్రక్రియలు వేగంగా సాగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. సాంకేతికతను వినియోగించి వేతన సవరణ ప్రక్రియ త్వరగా పూర్తిచేయాలని కోరారు. రాష్ట్రంలోని సుమారు నాలుగు లక్షల మంది ప్రభుత్వ పెన్షనర్లకు అదనపు కోటమ్మ పెన్షన్‌ను పునరుద్ధరించడంతో వారు సంతోషంగా ఉన్నారని తెలిపారు. హెల్త్ కార్డులపై మెరుగైన సేవలు అందించేందుకు ప్రతి నెలా రూ.36 కోట్లు జమ చేయాలని, రిఫరల్ ఆసుపత్రులకు ఉన్న పాత బకాయిలను కూడా క్లియర్ చేయాలని కోరారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై కూడా ప్రభుత్వం దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగుల సమస్యలు, డిమాండ్ల పరిష్కారానికి సంఘం తరఫున నిరంతరం కృషి చేస్తామని విద్యాసాగర్, డి.వి. రమణ స్పష్టం చేశారు.

దళారులను ప్రోత్సహించేది లేదు

- ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

ఘంటసాల, మహానగర్



నియోజకవర్గంలో దళారులను ప్రోత్సహించేది లేదని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ స్పష్టం చేశారు. ఉద్యోగాలు, పింఛన్లు, ప్రభుత్వం ద్వారా అయాచిత లబ్ధి ఇప్పిస్తామని చెప్పే దళారుల మాటలు నమ్మవద్దని పిలుపునిచ్చారు. గురువారం ఘంటసాల మండలం శ్రీకాకుళం స్వర్ణ గ్రామ పంచాయతీ కార్యాలయంలో పేదల సేవలో 2.0 అభివృద్ధి సంక్షేమం ప్రజల భాగస్వామ్యం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ పేద ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు కూటమి ప్రభుత్వం సంక్షేమ పరిపాలన అందిస్తోందన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, స్త్రీ శక్తి ద్వారా మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, దివ్యాంగ శక్తి ద్వారా దివ్యాంగులకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, మత్స్యకారుల సేవలో, ఆటో డ్రైవర్ల సేవలో, చేనేత భరోసా, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్ల ఉచిత గ్యాస్, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం, అన్నా క్యాంటిన్లు ఇలా మరెన్నో సంక్షేమ కార్యక్రమాల ద్వారా పేదలకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోంది అన్నారు. దీంతోపాటు పేదలు ఆర్థికంగా ఎదిగేందుకు, డ్వాక్రా మహిళలను కోటీశ్వరులుగా, పారిశ్రామిక వేత్తలుగా మార్చేందుకు వారి ఆసక్తికి అనుగుణంగా తగిన వ్యాపారాలు పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు మెరుగుపరుచుకునేందుకు అనువుగా స్త్రీ నిధి ద్వారా రుణ ప్రోత్సాహాలు, ప్రారంభించే పనిని బట్టి శాఖల వారీగా సబ్సిడీ ప్రోత్సాహాలు కూటమి ప్రభుత్వం అందించేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. ఉపాధి సర్వే ద్వారా పేదల ఆలోచనలు ఆకాంక్షలు తెలుసుకొని వారిని ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని తెలిపారు. అభివృద్ధి పరంగా చూస్తే శ్రీకాకుళం గ్రామంలో గత ప్రభుత్వంలో చేపట్టిన ప్రభుత్వ భవనాల నిర్మాణానికి ఎంపిక చేసిన స్థల సమస్య కారణంగా లక్షల రూపాయలు వృధాగా మారాయన్నారు. అప్పటి ప్రజా ప్రతినిధి అవగాహన రాహిత్యం కారణంగా శ్రీకాకుళం గ్రామ ప్రజలకు తీవ్ర నష్టం కలిగింది అన్నారు. జగనన్న కాలనీల పేరిట ఎంపిక చేసిన స్థలం నివాసయోగ్యం కాకపోవడం పేదలు తమకు ఇచ్చిన పట్టాలని తిరిగి ఇచ్చేయడంతో ఆ కార్యక్రమం కూడా విఫలమై, అర్హులైన పేదలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. మరోవైపు పేదలు ఇల్లు నిర్మించుకునేందుకు సిద్ధమైన లే-అవుట్లలో తీవ్రమైన అవినీతి, అక్రమాలు జరిగాయన్నారు. గృహ నిర్మాణాలకు కేటాయించిన ఇనుము, సిమెంటు దారి మళ్ళించి నాయకులు సొమ్ము చేసుకుంటే నాయకుల తప్పిదాలకు అధికారులు బలయ్యారన్నారు. జగనన్న కాలనీల మెరక పేరుతో విపరీతమైన మట్టి దోపిడికి పాల్పడి అప్పటి నాయకులు కోట్లు దండుకున్నారన్నారు. మెరక పనులు సక్రమంగా చేయకపోవడంతో నేటికీ అనేక కాలనీలు పల్లపు ప్రాంతాలుగా మారి నివాసితులు తీవ్ర అవస్థలు పడుతున్నారన్నారు. ప్రభుత్వం పేదలకు మేలు చేసేందుకు కేటాయించిన నిధుల్లో అవినీతితో పేదలకు అన్యాయం జరిగింది అన్నారు. తమ కూటమి ప్రభుత్వంలో పల్లె పండుగ పేరుతో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక శ్రద్ధతో రూ.పదివేల కోట్లతో గత రెండేళ్లలో సిమెంట్ రోడ్లు, తారు రోడ్లు పెద్ద ఎత్తున నిర్మించారన్నారు. ఈ గ్రామంలో ఇప్పటికే రూ.48 లక్షలతో సీసీ రోడ్లు, సూరపనేనివారిపాలెం గ్రామంలో పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మించామన్నారు. తాజాగా పల్లె పండుగ మూడో విడత అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారు. సూరపనేనివారిపాలెం గ్రామానికి నూతన ప్రధాన రహదారి నిర్మించేందుకు రూ.3.20 కోట్లు మంజూరుకు ప్రభుత్వానికి ప్రతిపాదన పంపినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ విద్యార్థినులు రైతులకు ఎల్-నీనో నేపథ్యంలో పాటించవలసిన జాగ్రత్తలు ప్రయోగాత్మకంగా వివరించారు. పొగాకు కషాయం, తయారీ ప్రయోజనాలు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు లబ్ధిదారులకు అందించారు. సమావేశంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుముడి సాయిబాబు, తహసీల్దార్ విజయ ప్రసాద్, ఎంపీడీఓ సుబ్బారావు, ఎంఈఓ మోమిన్, ఏఓ డీ.అనూష, హెచ్‌ఓ రమేష్, డిప్యూటీ ఎంపీడీఓ కే.వెంకటేశ్వరరావు, గ్రామ ప్రత్యేక అధికారి యార్లగడ్డ శివ రామ ప్రసాద్, మాజీ సర్పంచ్ ముప్పనేని రవిప్రసాద్, ఎస్ఐ వేమన చందన, పంచాయతీ కార్యదర్శి నాగ నాంచారమ్మ, వివిధ శాఖల అధికారులు, నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

డేటా సెంటర్లతో నీటి లభ్యతకు, రోజువారీ జీవితానికి అంతరాయం లేదు

విజయవాడ

డేటా సెంటర్ల సమీపంలో నివసిస్తున్న ప్రజలకు నీటి లభ్యతలో, రోజువారీ జీవితంలో ఎలాంటి ప్రత్యేక అంతరాయం ఉండటం లేదని ముంబై చాందీవాలి నివాసి డాక్టర్ సోనియా టాస్కాండే తెలిపారు. పాలసీ కన్సెన్సస్ సెంటర్ నిర్వహించిన వెబినార్లో భారతదేశంలో వేగంగా విస్తరిస్తున్న డేటా సెంటర్ల ప్రభావం, నీరు, విద్యుత్, పర్యావరణ నిర్వహణ, ఉపాధి, పెట్టుబడులపై చర్చించారు. భారతదేశ డేటా సెంటర్ సామర్థ్యం 2030 నాటికి 6--6.5 గిగావాట్లకు చేరుకోవచ్చని పరిశ్రమ అంచనాలు వెల్లడించాయి. ఈ విస్తరణతో పెట్టుబడులు, ప్రత్యేక నైపుణ్యాలు కలిగిన ఉద్యోగాలకు డిమాండ్ పెరగడంతోపాటు సాంకేతిక, నిర్మాణ, విద్యుత్, శీతలీకరణ, కనెక్టివిటీ రంగాల్లో అవకాశాలు ఏర్పడనున్నాయని నిపుణులు పేర్కొన్నారు. ఏఐ ఆధారిత డేటా సెంటర్ల కారణంగా 2031--32 నాటికి అదనంగా 26.3 గిగావాట్ల విద్యుత్ డిమాండ్ ఏర్పడవచ్చని అంచనా వేశారు. ఈ అవసరాన్ని పునరుత్పాదక ఇంధన సామర్థ్యంతో అనుసంధానించాలని సూచించారు. నీటి పునరుద్ధరణ, వనరుల సమర్థ వినియోగం, బాధ్యతాయుత వ్యర్థాల నిర్వహణ, సరైన స్థల ఎంపికతో డేటా సెంటర్లు, నివాస ప్రాంతాలు సహజీవనం చేయగలవని నిపుణులు తెలిపారు.

సిస్కోతో వీఐ బిజినెస్ భాగస్వామ్యం

విజయవాడ

ఎంటర్‌ప్రైజ్ నెట్‌వర్క్ పరివర్తనను వేగవంతం చేసే లక్ష్యంతో ప్రముఖ టెలికాం సంస్థ వొడాఫోన్ ఐడియా (వీఐ) ఎంటర్‌ప్రైజ్ విభాగమైన వీఐ బిజినెస్, టెక్నాలజీ దిగ్గజం సిస్కోతో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ప్రకటించింది. ఈ భాగస్వామ్యంలో భాగంగా హైబ్రిడ్ ఎస్‌డీ-వాన్ పరిష్కారాన్ని అందించనున్నారు. దీని ద్వారా వ్యాపార సంస్థలు హైబ్రిడ్ నెట్‌వర్కింగ్, మల్టీ-క్లౌడ్ ఇంటిగ్రేషన్, సమీకృత భద్రతతో తమ మౌలిక సదుపాయాలను ఆధునీకరించుకోవచ్చు. సిస్కో మెరాకి అధునాతన సురక్షిత మల్టీ-వాన్ సామర్థ్యాలను వీఐ బిజినెస్ మేనేజ్డ్ కనెక్టివిటీతో అనుసంధానించి సురక్షితమైన, చురుకైన, విస్తరించదగిన ఎంటర్‌ప్రైజ్ నెట్‌వర్క్‌లను అందించనున్నారు. క్లౌడ్ టెక్నాలజీ వినియోగం, కార్యకలాపాల విస్తరణ పెరుగుతున్న నేపథ్యంలో ఏఐ యుగానికి నెట్‌వర్క్‌లు కీలక మౌలిక సదుపాయాలుగా మారుతున్నాయి. పరిశ్రమ అంచనాల ప్రకారం భారత ఎస్‌డీ-వాన్ మార్కెట్ 2031 నాటికి 20.5 శాతం వార్షిక వృద్ధిరేటుతో 14.6 బిలియన్ డాలర్లకు చేరనుంది. 2023లో వీఐ బిజినెస్ ప్రారంభించిన ఈ పరిష్కారం లీజ్డ్ లైన్లు, బ్రాడ్‌బ్యాండ్, సెల్యులార్ నెట్‌వర్క్‌ల ద్వారా ఎండ్-టు-ఎండ్ మేనేజ్డ్ సర్వీసులుగా అందుబాటులో ఉంటుంది. మెరాకి సింగిల్ డాష్‌బోర్డ్ ద్వారా అప్లికేషన్, పనితీరు ఆధారిత రౌటింగ్, సెక్యూరిటీ, వై-ఫై, సెల్యులార్ కనెక్టివిటీని నిర్వహించవచ్చు. భారీ ముందస్తు పెట్టుబడి లేకుండానే అవసరాలకు అనుగుణంగా నెట్‌వర్క్‌ను విస్తరించుకోవచ్చని సంస్థలు తెలిపాయి. వొడాఫోన్ ఐడియా లిమిటెడ్ చీఫ్ ఎంటర్‌ప్రైజ్ బిజినెస్ ఆఫీసర్ ఎం.పి. సునీల్ కుమార్, సిస్కో ఇండియా అండ్ సౌత్ ఆసియా పార్ట్‌నర్ ఆర్గనైజేషన్ మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ శివశంకర్ మాట్లాడుతూ, వ్యాపార సంస్థల మారుతున్న వ్యూహాత్మక లక్ష్యాలకు అనుగుణంగా సురక్షితమైన, చురుకైన, భవిష్యత్తుకు సిద్ధంగా ఉండే నెట్‌వర్క్‌ల నిర్మాణానికి ఈ సహకారం దోహదపడుతుందని తెలిపారు.

ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిలిపివేయాలి

- స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్

విజయవాడ రూరల్, మహానగర్



ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిలిపివేసి పర్యావరణానికి హాని కలిగించని బయోడీగ్రేడబుల్, డిస్పోజబుల్ వస్తువులను వినియోగించాలని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ పిలుపునిచ్చారు. 'స్వచ్ఛత హీ సేవ'లో భాగంగా విజయవాడ గ్రామీణ మండలం గూడవల్లి గ్రామంలో గురువారం నిర్వహించిన "అందరం కలిసి ఒక రోజు, ఒక గంట" పారిశుద్ధ్య కార్యక్రమంలో ఆయన కార్పొరేషన్ డైరెక్టర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లతో కలిసి పాల్గొని శ్రమదానం చేశారు. రోడ్లను శుభ్రం చేయడంతో పాటు కొడవళ్లతో తుప్పలను తొలగించి మొక్కలు నాటారు. వర్మీ కంపోస్ట్ తయారీ, ఐఈసీ వాల్ పెయింటింగ్స్, జేసీబీ పనులు, స్వచ్ఛ రథాన్ని పరిశీలించారు. మట్టితో తయారు చేసిన గ్లాసులు, వాటర్ బాటిళ్లు, చెక్క స్పూన్లు, పేపర్ గ్లాసులు వంటి పర్యావరణహిత వస్తువులతో ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. పారిశుద్ధ్య కార్మికులను సత్కరించి స్వీట్ బాక్సులు, పారితోషికాలు అందజేశారు. ఏఎన్ఎంలు వారికి వైద్య పరీక్షలు నిర్వహించారు. గ్రామంలో వ్యర్థాల విభజనను ప్రోత్సహించిన స్వయం సహాయక సంఘాల మహిళలకు ధ్రువీకరణ పత్రాలు అందించారు. కళాశాల విద్యార్థులకు పారిశుద్ధ్యం, నాలుగు రకాల వ్యర్థాల విభజనపై అవగాహన కల్పించారు. పరిశుభ్రమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించి స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పట్టాభిరామ్ కోరారు. కార్యక్రమంలో కార్పొరేషన్ డైరెక్టర్లు, ఈడీలు, ఎన్టీఆర్ జిల్లా పరిషత్ అధికారులు, విజయవాడ గ్రామీణ మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

7 శాతం వృద్ధితో భారత్ ఆర్థిక వ్యవస్థ



ముంబై, మహానగర్

ప్రపంచ అనిశ్చిత పరిస్థితులు, ఇంధన సరఫరా సమస్యలు ఉన్నప్పటికీ భారత ఆర్థిక వ్యవస్థ పటిష్టంగా కొనసాగుతోందని ఎస్‌అండ్‌పీ గ్లోబల్ తెలిపింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో 7.8 శాతం వృద్ధి నమోదైందని, 2026-27లో వృద్ధి 7 శాతంగా ఉండొచ్చని అంచనా వేసింది. 'ఇండియా ఫార్వర్డ్: రీఇమాజినింగ్ గ్రోత్' నివేదికలో ఈ వివరాలను వెల్లడించింది. మౌలిక వసతుల అభివృద్ధి, రాష్ట్రాల మధ్య పోటీతత్వం, మూలధన మార్కెట్ల విస్తరణ, బలమైన ఆర్థిక వ్యవస్థతో భారత్ వృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లవచ్చని ఎస్‌అండ్‌పీ గ్లోబల్ రేటింగ్స్ అధ్యక్షుడు యాన్ లీ పాలెక్ తెలిపారు. హోర్ముజ్ జలసంధి ద్వారా ఇంధన సరఫరాలో అంతరాయాలతో భారత్‌కు ముడి చమురు, వంటగ్యాస్ సరఫరాలు వరుసగా 20 శాతం, 12 శాతం తగ్గగా, ద్రవీకృత సహజ వాయువు సరఫరా 16 శాతం తగ్గిందని ఎస్‌అండ్‌పీ గ్లోబల్ ఎనర్జీ అధ్యక్షుడు డేవ్ ఎర్న్స్‌బెర్గర్ పేర్కొన్నారు. ఇంధన భద్రతను బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. డిజిటల్ రూపాయి దేశ డిజిటల్ ప్రజా మౌలిక వసతుల్లో కీలకమైన నాలుగో పొరగా మారే అవకాశం ఉందని నివేదిక తెలిపింది.

MAHANAGAR DINAPATRIKA

మహానగర్

విజయవాడ | సంపుటి : 10 | సంచిక : 283 | పేజీలు : 8 | శుక్రవారం 2 అక్టోబర్ 2026 | వెల : 6-00

బీసీ రిజర్వేషన్లపై

సుప్రీం కోర్టుకు





- బలహీనవర్గాలకు అండగా నిలిచింది... నిలిచేది మేమే
- బీసీలకు రాజకీయ, సామాజిక, ఆర్థికంగా అండగా ఉంటాం
- రాయలసీమను గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి చేస్తాం
- సంక్షేమం, అభివృద్ధితో ప్రజల జీవన ప్రమాణాలు పెంచడమే లక్ష్యం
- సూర్యలంకను గోవా తరహా పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతాం

రేపల్లె, మహానగర్

బీసీలకు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా అండగా నిలిచింది, నిలిచేది తమ ప్రభుత్వమేనని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. బీసీలకు 34 శాతం రిజర్వేషన్లపై హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో అప్పీలుకు వెళ్తామని తెలిపారు. గురువారం జరిగిన పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం ప్రజావేదికలో ప్రసంగించారు. 1995లో స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించామని, గత ప్రభుత్వం వాటిని 24 శాతానికి తగ్గించిందని ఆరోపించారు. దీంతో 16,800 మంది పదవుల అవకాశాలు కోల్పోయారని చెప్పారు. బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తమ ప్రభుత్వం ఇచ్చిన జీవోలను సవాల్ చేస్తూ కోర్టులో పిటిషన్లు దాఖలు చేశారని, రిజర్వేషన్లపై న్యాయపరమైన పోరాటాన్ని కొనసాగిస్తామని అన్నారు. గడచిన 28 నెలలుగా ప్రతి నెలా మొదటి తేదీన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కార్యక్రమంలో పాల్గొంటున్నానని, పేదల జీవన ప్రమాణాలు పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. సంక్షేమంతో పాటు అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నామని, పెన్షన్ల కోసం ఇప్పటివరకు రూ.76 వేల కోట్లు ఖర్చు చేశామని చెప్పారు. రూ.52 వేల కోట్ల విలువైన నివాస స్థలాలకు పేదలకు పట్టాలు ఇచ్చామని, డ్వాక్రా మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. రహదారులు, రైల్వేలు, పోర్టులు, విమానాశ్రయాల అభివృద్ధికి మూలధన వ్యయాన్ని పెంచామని, రాష్ట్రానికి రూ.22 లక్షల కోట్ల పెట్టుబడులు, 20 లక్షల ఉద్యోగాలు వచ్చాయని తెలిపారు. రాయలసీమను గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా - మిగతా 4లో

బీసీలకు 34% రిజర్వేషన్ల

జీవోల రద్దు



- సుప్రీంకోర్టు తీర్పునకు అవి విరుద్ధం
- హైకోర్టు కీలక తీర్పు
- సాధ్యమైనంత త్వరగా స్థానిక ఎన్నికల ప్రక్రియ ప్రారంభించండి
- ఆరు వారాలకు మించకూడదు
- రాష్ట్ర ఎన్నికల కమిషన్, ప్రభుత్వానికి ఆదేశం
- స్థానిక ఎన్నికల నిర్వహణకు 'సర్' ప్రక్రియ అడ్డంకి కాదు
- బీసీల ఉప వర్గీకరణకు ఆదేశించలేం

అమరావతి, మహానగర్

గ్రామ పంచాయతీ, పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవోలను హైకోర్టు రద్దు చేసింది. ప్రభుత్వం బీసీలకు కల్పించిన రిజర్వేషన్లతో ఎస్సీ, ఎస్టీ, బీసీల మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించిపోవడం సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధమని తేల్చి చెప్పింది. బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించే జీవోలు చట్టం ముందు నిలబడవని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీసీలకు 34శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ పంచాయతీరాజ్‌శాఖ ఈ ఏడాది ఆగస్టు 20న జారీచేసిన జీవో 105, పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో 33.33% రిజర్వేషన్లు కల్పిస్తూ పురపాలక శాఖ ఈ ఏడాది ఆగస్టు 19న జారీచేసిన జీవో 1065లను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. వికాస్ కిషన్‌రావు- మిగతా 4లో



ఫారం- 6లో మార్పులకు

ఎవరు ఆదేశించారు?

- ఈసీపై రాహుల్ గాంధీ ప్రశ్నలు
- ఈసీపై మరోసారి రాహుల్ ప్రశ్నల వర్షం
- ఫారం- 6లో మార్పులు చేయాలని టీసీఎస్‌ను ఎవరు ఆదేశించారన్న రాహుల్
- దానిపై టీసీఎస్‌లో ఎవరు సంతకం చేశారని నిలదీసిన కాంగ్రెస్ అగ్రనేత

5



కెప్టెన్ మచ్చర్‌ను చూసి భారతదేశం గర్విస్తోంది

- 174 మంది ప్రాణాలు కాపాడిన కెప్టెన్ స్మిత్ మచ్చర్‌పై ప్రధాని మోదీ ప్రశంసలు
- తీవ్రంగా గాయపడినా ప్రయాణికుల ప్రాణాల కోసం పోరాడిన పైలట్
- విమానాన్ని దారి మళ్లించి సౌదీ అరేబియాలో సురక్షితంగా ల్యాండింగ్
- పైలట్ ధైర్యాన్ని ప్రశంసించిన ట్రంప్



లక్షలాది యువత ఆకాంక్షలకు ప్రతీక యూపీఎస్సీ

- యూపీఎస్సీ శతాబ్ది ఉత్సవాల్లో పాల్గొన్న ప్రధాని నరేంద్ర మోదీ
- స్మారక నాణెం, పోస్టల్ స్టాంప్‌ను ఆవిష్కరించిన ప్రధాని
- లక్షలాది మంది యువత ఆశయాలకు యూపీఎస్సీ ప్రతీక అని వ్యాఖ్య
- సర్దార్ పటేల్, నేతాజీ సుభాష్ చంద్రబోస్ సేవలను స్మరించుకున్న ప్రధాని
- భారత పైలట్ స్మిత్ ధైర్యాన్ని కొనియాడిన మోదీ

5



నెల రోజుల్లో డీఎస్సీ 2.0

- అధికారులకు మంత్రి నారా లోకేశ్ కీలక ఆదేశాలు
- నెల రోజుల్లో డీఎస్సీ 2.0 నోటిఫికేషన్ విడుదలకు ఆదేశం
- యూనివర్సిటీల్లో 1523 అధ్యాపక పోస్టుల భర్తీకి చర్యలు

4

సీఈసీ రాజీనామా చేయాల్సిందే

- లేదంటే జంతర్ మంతర్ వద్ద మళ్లీ నిరసనలు: దీప్కే వార్నింగ్
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామాను చేయాలని సీజేపీ డిమాండ్
- లేనిపక్షంలో నిరసనలు చేపడతామని హెచ్చరిక
- అక్టోబర్ 2 నుంచి దిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆందోళనలు

5



బీసీలకు 34% రిజర్వేషన్ల జీవోల రద్దు

-మొదటిపేజీ తరువాయి

గవాలి కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా బీసీల డేటాను సేకరించి, జన్నిత్ అభియాన్ కేసులో సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పునకు అనుగుణంగా.. 50 శాతానికి మించి రిజర్వేషన్ల కల్పన అంశాన్ని పరిశీలించుకునేందుకు రాష్ట్రప్రభుత్వానికి వెసులుబాటు ఇచ్చింది. బీసీలకు 34% రిజర్వేషన్లు కల్పించడాన్ని సవాలు చేస్తూ దాఖలైన రెండు పిల్స్‌ను పరిష్కరిస్తున్నట్లు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లిసా గిల్, జస్టిస్ చల్లా గుణరంజన్‌లతో కూడిన ధర్మాసనం ప్రకటించింది. ఈ పిల్స్‌ను హైకోర్టు న్యాయవాది తాండవ యోగేష్, కృష్ణా జిల్లాకు చెందిన పి.వెంకట నరసింహశర్మ హైకోర్టులో వేర్వేరుగా దాఖలు చేశారు. బీసీలకు రిజర్వేషన్ల అంశం సహా స్థానిక సంస్థల ఎన్నికలతో ముడిపడిన పలు అంశాల్లో హైకోర్టు ధర్మాసనం గురువారం కీలక తీర్పులిచ్చింది. ఆ వివరాలు..

స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియను నేటి నుంచి సాధ్యమైనంత త్వరగా, ఆరు వారాలకు మించకుండా ప్రారంభించాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్(ఎస్ఈసీ), రాష్ట్ర ప్రభుత్వాన్ని ధర్మాసనం ఆదేశించింది. గ్రామ పంచాయతీలు, పట్టణ స్థానిక సంస్థలకు సకాలంలో ఎన్నికలు నిర్వహించాల్సిన రాజ్యాంగ బాధ్యత ఎస్ఈసీపై ఉందని స్పష్టం చేసింది. రాష్ట్రంలోని పట్టణ స్థానిక సంస్థలకు, గ్రామ పంచాయతీలకు మార్చి, ఏప్రిల్ నెలల్లో పాలకవర్గాల కాలపరిమితి ముగిసిందని గుర్తుచేసింది.

కేంద్ర ఎన్నికల సంఘం(ఈసీ) చేపడుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) ప్రక్రియ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అడ్డంకి కాదని ధర్మాసనం స్పష్టం చేసింది. సర్ కారణంగా ఎన్నికలను వాయిదా వేయడానికి వీల్లేదంది. రాష్ట్ర ఎన్నికల కమిషన్ 2026 జనవరి 1ని అర్హత తేదీగా తీసుకొని, అసెంబ్లీ ఓటర్ల జాబితా ఆధారంగా ఎన్నికలు నిర్వహించవచ్చని స్పష్టత ఇచ్చింది. ఓటర్ల జాబితా ప్రచురణ విషయంలో ఏపీ పంచాయతీరాజ్ చట్టం, ఏపీ మున్సిపాలిటీల చట్టంలోని సెక్షన్ 11, మున్సిపల్ కార్పొరేషన్ చట్టంలోని సెక్షన్ 12కు అనుగుణంగా వ్యవహరించాలని ఎస్ఈసీని ఆదేశించింది. 'సర్' ప్రక్రియ ముగిశాక స్థానిక ఎన్నికలు నిర్వహించేలా ఆదేశాలు జారీచేయాలని కోరుతూ వైకాపా నేత లేళ్ల అప్పిరెడ్డి దాఖలు చేసిన వ్యాజ్యాన్ని పరిష్కరించింది.

రాజీవ్ రంజన్ మిశ్రా నియామకం విషయంలో ఉత్తర్వులివ్వలేం

బీసీ జన గణన చేపట్టకుండా రాష్ట్రంలో స్థానిక ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకుంటున్నారని, ఈ ప్రక్రియను నిలువరించాలని కోరుతూ ఏపీ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకరరావు గతేడాది దాఖలు చేసిన పిల్‌ను ధర్మాసనం కొట్టేసింది. ఈ పిల్ విచారణ సందర్భంగా పిటిషనర్ తరపు సీనియర్ న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. బీసీల స్థితిగతులను అధ్యయనం చేసేందుకు విశ్రాంత ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రాను(డెడికేటెడ్ కమిషన్) నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవోలు చెల్లుబాటు కావన్నారని గుర్తుచేసింది. కోర్టులో వాదనలైతే వినిపించారు కానీ ఆ కమిషన్ నియామకానికి సంబంధించిన జీవోలను పిల్‌లో సవాలు చేయలేదని తెలిపింది. రాజీవ్ రంజన్ మిశ్రా నియామకంపై వ్యాజ్యంలో వాదనలు(ప్లీడింగ్స్) లేనందున ఈ విషయంలో జోక్యం చేసుకొని ఉత్తర్వులివ్వలేమని తేల్చిచెప్పింది. మరోవైపు సర్పంచ్ ఎన్నికల్లో బీసీలను ఉపవర్గీకరించి రిజర్వేషన్లు నిర్ణయించేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలంటూ దాఖలైన మరో పిల్‌ను సైతం హైకోర్టు కొట్టేసింది. ఈ విషయంలో ప్రభుత్వానికి తగిన ఆదేశాలు ఇచ్చేందుకు చట్టబద్ధమైన కారణాలు లేవని పేర్కొంది.

గ్రామ పంచాయతీలు, పట్టణ స్థానిక సంస్థల పదవీ కాలం ముగిసిన నేపథ్యంలో వాటి పాలనా వ్యవహారాలను చూసుకునేందుకు నియమించిన ప్రత్యేక అధికారులను పక్కనపెట్టి.. అప్పటి వరకు పనిచేసిన సర్పంచ్‌లు, ఛైర్‌పర్సన్లను కొనసాగించాలని కోరుతూ దాఖలైన వ్యాజ్యాలను ధర్మాసనం పరిష్కరించింది. ఐదేళ్ల పదవీ కాలం ముగిసిన తర్వాత సర్పంచ్‌లు, ఛైర్‌పర్సన్లు పదవుల్లో కొనసాగడానికి అర్హులు కాదని తేల్చిచెప్పింది.

వార్డుల పునర్విభజన ప్రక్రియలో జోక్యం చేసుకోలేం

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వార్డుల పునర్విభజన ప్రక్రియలో జోక్యానికి ధర్మాసనం నిరాకరించింది. వార్డులను పునర్విభజించే అధికారం ప్రభుత్వానికి ఉందని స్పష్టం చేసింది. కేంద్ర జనాభా లెక్కల కమిషనర్ 2025 ఆగస్టు 13న జారీచేసిన సర్క్యులర్ రాష్ట్రంలో వార్డుల పునర్విభజన ప్రక్రియకు అడ్డంకి కాదంది. ఈ ప్రక్రియ వల్ల భౌగోళిక సరిహద్దులో ఎలాంటి మార్పులు ఉండవని తెలిపింది. జనాభా లెక్కల కోసం అడ్మినిస్ట్రేటివ్ యూనిట్లు సరిహద్దులను స్తంభింపచేస్తూ కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన సర్క్యులర్ కేవలం జనాభా లెక్కలు, సమాచార సేకరణకు మాత్రమే వర్తిస్తుందని తెలిపింది. ఆ సర్క్యులర్‌ను వార్డుల పునర్విభజనకు అన్వయించలేమంది. మున్సిపాలిటీ, మున్సిపల్ కార్పొరేషన్‌లు రాజ్యాంగ నిబంధన ప్రకారం 'పరిపాలన యూనిట్'గా ఉంటాయని తెలిపింది. వార్డుల పునర్విభజన ప్రక్రియలో జోక్యానికి నిరాకరిస్తూ హైకోర్టు సింగిల్ జడ్జి ఈ ఏడాది సెప్టెంబర్ 3న ఇచ్చిన తీర్పును ధర్మాసనం సమర్థించింది. పునర్విభజన ప్రక్రియను సవాలు చేస్తూ దాఖలైన గంపగుత్త అప్పీళ్లను కొట్టేసింది.

గ్రామాల విలీన సవరణ చట్టానికి సమర్థన

వివిధ గ్రామ పంచాయతీలను సమీపంలోని మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీలలో విలీనం చేస్తూ 2021 జూన్ 9న తీసుకొచ్చిన ఏపీ మున్సిపాలిటీ(సవరణ) చట్టాన్ని(యాక్ట్ 5/2021) సవాలు చేస్తూ అప్పట్లో దాఖలైన వ్యాజ్యాలు కొట్టివేస్తూ ధర్మాసనం తీర్పు ఇచ్చింది. గుంటూరు, శ్రీకాకుళం, తూర్పు, పశ్చిమ గోదావరి, ప్రకాశం, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు, కృష్ణా జిల్లాల పరిధిలోని పలుగ్రామాలను సమీపంలోని మున్సిపాలిటీ, మున్సిపల్ కార్పొరేషన్‌లలో విలీనం చేయడాన్ని సవాలు చేస్తూ దాఖలైన 15 వ్యాజ్యాలను తోసిపుచ్చింది. సవరణ చట్టాన్ని సమర్థించింది.

ప్రామాణిక డేటా అందుబాటులో లేదు: హైకోర్టు

సమగ్ర కుటుంబ సర్వే ద్వారా సేకరించిన డేటా ఆధారంగా బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించడంతో 50 శాతం రిజర్వేషన్ల పరిమితి దాటిపోయింది. ఈ నేపథ్యంలో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించడం చెల్లదని హైకోర్టు పేర్కొంది. తీర్పులో ప్రస్తావించిన మరికొన్ని అంశాలు ఇలా ఉన్నాయి. బీసీలకు 34శాతం రిజర్వేషన్లతో కలిపి మొత్తం 50 శాతానికి మించి రిజర్వేషన్లు కల్పించాలంటే.. సుప్రీంకోర్టు తీర్పులకు అనుగుణంగా ప్రస్తుత కేసులో వాస్తవ గణాంకాల ద్వారా లభించే ప్రామాణిక డేటా (ఎంపరికల్ డేటా) అందుబాటులో లేదు. వికాస్ కిషన్‌రావు గవాలి కేసులో సుప్రీంకోర్టు చెప్పినట్లు.. బీసీలకు రిజర్వేషన్లు ఖరారు చేయడానికి ముందు బీసీల వెనుకబాటు, స్థితిగతుల విషయంలో అధ్యయనం చేసేందుకు రాష్ట్రప్రభుత్వం డెడికేటెడ్ కమిషన్ను ఏర్పాటు చేయాల్సి ఉంది. 50 శాతం రిజర్వేషన్లు దాటకూడదనే నిబంధన లేదని జన్నిత్ అభియాన్ కేసులో సర్వోన్నత న్యాయస్థానం చెప్పినప్పటికీ... ఆ పరిమితి దాటాలంటే తగిన ఆధారాలు, స్పష్టమైన గణాంకాల ద్వారానే సాధ్యపడుతుంది. అయితే ప్రస్తుత వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వం.. సమగ్ర కుటుంబ సర్వే ద్వారా సేకరించిన డేటా ఆధారంగా బీసీలకు 34శాతం రిజర్వేషన్లు నిర్ణయించింది. బీసీల స్థితిగతులపై అధ్యయనం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఏకసభ్య డెడికేటెడ్ కమిషన్ సైతం సమగ్ర కుటుంబ సర్వే ద్వారా సేకరించిన డేటాపై ఆధారపడింది. ఆ కమిషన్ ఇచ్చిన నివేదికను ప్రభుత్వం ఇంకా ఆమోదించలేదు. అది ప్రభుత్వ పరిశీలనలో ఉంది. ఈ నేపథ్యంలో సమగ్ర కుటుంబ సర్వే ద్వారా సేకరించిన డేటా బీసీలకు 34శాతం రిజర్వేషన్లు ఖరారు చేయడానికి ప్రాతిపదిక కాకూడదు.

సుప్రీంకోర్టుకు రాష్ట్ర ప్రభుత్వం: అధికారులకు చంద్రబాబు ఆదేశం

ఈనాడు, అమరావతి: స్థానిక సంస్థల్లో వెనుకబడిన వర్గాలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని రద్దు చేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టులో సవాల్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. గురువారం హైకోర్టు ఉత్తర్వులు వెలువడిన అనంతరం తదుపరి కార్యాచరణపై పురపాలక, పంచాయతీరాజ్ శాఖల ఉన్నతాధికారులు, న్యాయ నిపుణులతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షించారు. సుప్రీంకోర్టులో పిటిషన్ వేయాలని ఆదేశించారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల్ని అనుసరించి ప్రభుత్వం తదుపరి నిర్ణయం తీసుకోనుంది. మరోపక్క స్థానిక సంస్థల ఎన్నికల్ని సాధ్యమైనంత త్వరగా నిర్వహించాలని హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లూ చేస్తోంది. బీసీలకు 34 శాతం రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు నిర్ణయం వెలువడ్డాక.. ఎన్నికల సంఘం స్థానిక ఎన్నికల షెడ్యూల్ ప్రకటించే అవకాశముంది. ఎన్నికల షెడ్యూల్‌తో పాటు, పట్టణ స్థానిక సంస్థల నోటిఫికేషన్ కూడా ఒకేసారి విడుదల చేయనున్నారు.

డెడికేటెడ్ కమిషన్ గడువు పొడిగింపు

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల ఖరారుకు ఏర్పాటు చేసిన డెడికేటెడ్ కమిషన్ గడువును అక్టోబర్ 31వ తేదీ వరకు పొడిగించారు. బుధవారంతో గడువు ముగియగా మళ్లీ నెలపాటు పొడిగించారు.

బీసీలకు 34 శాతం రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో అప్పీల్

-మొదటిపేజీ తరువాయి

అభివృద్ధి చేస్తామని, రూ.1 లక్ష కోట్లతో 10 జిల్లాల్లో ఉద్యాన రంగాన్ని విస్తరిస్తామని అన్నారు. బాపట్లలోని సూర్యలంకను గోవా తరహా పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. అభివృద్ధి విషయంలో రాజీపడబోమని, 2047 స్వర్ణాంధ్ర లక్ష్యంతో పనిచేస్తున్నామని సీఎం స్పష్టం చేశారు.

నెల రోజుల్లో డీఎస్సీ 2.0

నెల రోజుల్లోపు డీఎస్సీ 2.0 నోటిఫికేషన్ విడుదల చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లిలోని తన నివాసంలో విద్యాశాఖ ఉన్నతాధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. నోటిఫికేషన్ విడుదల నుంచి పోస్టింగ్ ఉత్తర్వుల జారీ వరకు ప్రతి దశలోనూ పూర్తి పారదర్శకత పాటించాలని స్పష్టం చేశారు. ఏపీ రిక్రూట్‌మెంట్ మోడల్‌ను దేశం మొత్తం ఆసక్తిగా గమనిస్తోందని, ఇతర రాష్ట్రాలు మన విధానాలను అనుసరించేలా సమర్థవంతంగా పనిచేయాలని ఆయన సూచించారు. పాఠశాల విద్యలో కీలక సంస్కరణలపై మంత్రి ప్రత్యేక దృష్టి సారించారు. పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాల సాధనే లక్ష్యంగా 'మిషన్ మార్చ్' కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. బడి మానేసే పిల్లల సమస్యపై సింగపూర్ హోంమంత్రి షణ్ముగం చేసిన సూచనలను ప్రస్తావిస్తూ.. రాష్ట్రంలో 'జీరో డ్రాప్ అవుట్ మిషన్' చేపట్టాలని సూచించారు. డ్రాపౌట్ల నివారణలో సమాజంలోని పెద్దలను, స్థానిక ప్రముఖులను భాగస్వాములను చేయాలని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. ఉన్నత విద్యారంగంపై కూడా సమీక్షించిన లోకేశ్, రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 1,523 అధ్యాపక పోస్టుల భర్తీకి పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీనిపై అధికారులు స్పందిస్తూ, ఇప్పటికే దరఖాస్తుల ప్రక్రియ పూర్తయిందని, డిసెంబరులో ఏపీపీఎస్సీ ఆధ్వర్యంలో రాత పరీక్షలు నిర్వహిస్తామని వివరించారు. రాష్ట్రంలో పలు ప్రతిష్ఠాత్మక ప్రైవేట్ విశ్వవిద్యాలయాలు తమ క్యాంపస్‌లను ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపుతున్నాయని, వాటికి అవసరమైన భూమిని గుర్తించాలని మంత్రి సూచించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాల నేపథ్యంలో విశాఖపట్నంలో పబ్లిక్ లైబ్రరీ భాగస్వామ్యంతో ఒక ప్రతిష్ఠాత్మక గ్రంథాలయాన్ని నిర్మించనున్నట్లు మంత్రి వెల్లడించారు. అలాగే, రాష్ట్రవ్యాప్తంగా 125 ఆటిజం సెంటర్ల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి జె. శ్యామలరావుతో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

రబీలో మెట్ట పంటల సాగుపై కిసాన్ గోష్టి

ఆత్మకూరు: ఎల్‌నినో ప్రభావంతో రబీ సీజన్‌లో వర్షపాతం తక్కువగా ఉండే అవకాశం ఉన్నందున రైతులు తక్కువ నీటితో సాగు చేసే మెట్ట పంటలను ఎంచుకోవాలని జిల్లా వనరుల కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ చెన్నయ్య సూచించారు. రబీ సీజన్‌లో పంటల ఎంపిక, సాగు పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించేందుకు కిసాన్ గోష్టి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నంద్యాల వ్యవసాయ పరిశోధనా స్థానం ప్రధాన శాస్త్రవేత్త మోహన్ విష్ణువర్ధన్ మాట్లాడుతూ ఎల్‌నినో పరిస్థితుల్లో వివిధ పంటల్లో పాటించాల్సిన సమగ్ర యాజమాన్య పద్ధతులను వివరించారు. శాస్త్రవేత్త అరుణ్ కుమార్ మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితులను ముందుగానే అంచనా వేసుకుని పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ప్రణాళిక రూపొందించుకోవడం ద్వారా పెట్టుబడి ఖర్చులను తగ్గించడంతో పాటు పంట నష్టాలను నివారించవచ్చని తెలిపారు.తక్కువ నీటి లభ్యత ఉన్న ప్రాంతాల్లో వరి వంటి అధిక నీటి అవసరమయ్యే పంటలకు బదులుగా మినుము, శనగ, జొన్న, వేరుసెనగ, కుసుమ తదితర మెట్ట పంటలను సాగు చేయాలని సూచించారు. విత్తనాల ఎంపిక, విత్తన శుద్ధి, సరైన సమయంలో విత్తడం, ఎరువుల వినియోగం, కలుపు నివారణ వంటి అంశాల్లో శాస్త్రీయ పద్ధతులను పాటించాలని తెలిపారు.వర్షపు నీటిని పొలాల్లో నిల్వ చేసుకునేందుకు పంట అవశేషాలు, చిన్న నీటి కుంటలు, పొలాల చుట్టూ కాలువలు ఏర్పాటు చేసుకోవాలని అధికారులు సూచించారు. అంతర పంటలు సాగు చేయడం, పంట అవశేషాలను నేలపై ఉంచడం, అవసరానికి అనుగుణంగా తక్కువ దున్నే పద్ధతులను అవలంబించడం ద్వారా పంటలకు మేలు జరుగుతుందని తెలిపారు.రైతులు నాణ్యమైన ధ్రువీకరించిన విత్తనాలను మాత్రమే కొనుగోలు చేసి తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని సూచించారు. చీడపీడలను తొలి దశలోనే గుర్తించి తగిన చర్యలు చేపట్టాలని, రసాయన మందులను విచక్షణారహితంగా వినియోగించకుండా వ్యవసాయ అధికారుల సూచనల మేరకు సరైన మోతాదులోనే వినియో గించాలని తెలిపారు.రాయితీపై విత్తనాలు అందుబాటులో ఉన్నాయిఆత్మకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు కే. హేమలత మాట్లాడుతూ ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికలో భాగంగా రైతులకు రాయితీపై మినుము, కంది, కొర్ర విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నాలుగు కిలోల విత్తనాల ప్యాకెట్ రూ.103.50కు, శనగ విత్తనాలు 35 శాతం రాయితీపై కిలో రూ.58.50కు అందుబాటులో ఉన్నాయని వివరించారు.

మద్యం కుంభకోణం విచారణ కీలక మలుపు



విజయవాడ : ఆంధ్రప్రదేశ్ రాజకీయాలో తీవ్ర ప్రకంపనలు సృష్టిస్తున్న వైఎస్సార్‌సీపీ హయాంలోని మద్యం కుంభకోణం విచారణ కీలక మలుపు తిరిగింది. రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ ఓఎస్డీ దొడ్డ వెంకట సత్యప్రసాద్‌తో పాటు ఎక్సైజ్ శాఖ మాజీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్ భార్గవ వంటి కీలక అధికారులు కోర్టుకు , దర్యాప్తు సంస్థ సెట్ కి ఇచ్చిన వాంగ్మూలాలు సంచలనం రేపుతున్నాయి. ఈ దందా మొత్తం నాటి సీఎంవో కనుసన్నల్లోనే జరిగిందని, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతోనే నిబంధనల ఉల్లంఘనలు, ముడుపుల వ్యవహారం నడిచిందని వారు వాంగ్మూలంలో పేర్కొనడం రాజకీయ సంచలనానికి దారితీసింది. అంతేకాకుండా, అంతిమ లబ్ధిదారు జగన్మోహన్ రెడ్డి అని సత్యప్రసాద్ ఏకంగా అప్రూవర్‌గా మారేందుకు సిద్ధమవ్వడం కేసును మరింత ఆసక్తికరంగా మార్చింది.చట్టపరమైన దృక్కోణంలో విశ్లేషిస్తే, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత సెక్షన్ 183 కింద మెజిస్ట్రేట్ ఎదుట నమోదు చేసే అధికారుల వాంగ్మూలానికి న్యాయస్థానంలో చాలా ప్రాధాన్యత ఉంటుంది. పోలీసులకు ఇచ్చే వాంగ్మూలంతో పోలిస్తే, జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ముందు ఇచ్చే వాంగ్మూలాన్ని సాక్షులు లేదా అధికారులు తదనంతరం మార్చడానికి వీలుండదు. కాబట్టి రజత్ భార్గవ, సత్యప్రసాద్ వంటి ఉన్నతాధికారులు తాము ఒత్తిడికి గురయ్యామని , ప్రభుత్వ పెద్దల ఆదేశాల మేరకే ఫైళ్లపై సంతకాలు చేశామని మెజిస్ట్రేట్ వద్ద ధృవీకరిస్తే, అది చట్టప్రకారం ప్రధాన నిందితులకు, కుట్రదారులకు చుట్టుముట్టే బలమైన ప్రాథమిక సాక్ష్యంగా మారుతుంది. కేవలం అధికారుల , సహ నిందితుల వాంగ్మూలాలు మాత్రమే ఒకరిని దోషిగా తేల్చడానికి లేదా ఈ కేసులో వైఎస్ జగన్‌ను ప్రధాన నిందితుడు గా చేర్చి శిక్షపడేలా చేయడానికి సరిపోవు. భారతీయ సాక్ష్యాధారాల చట్టం ప్రకారం, అప్రూవర్ లేదా ప్రత్యక్ష సాక్షి చెప్పే మాటలకు మద్దతుగా స్వతంత్ర సాక్ష్యాలు తప్పనిసరి. కేవలం ఒక అధికారి సీఎం చెప్పారు అని వాంగ్మూలం ఇచ్చినంత మాత్రాన కోర్టు ఆమోదించదు. ఆ మాటలను నిరూపించేందుకు నాటి సీఎంవో ఫైల్స్, ఐఏఎస్ అధికారులకు పంపిన అంతర్గత మెమోలు, డిజిటల్ సాక్ష్యాలు , సీఎంవో అధికారుల అధికారిక సమీక్షల నిమిత్తం నమోదైన మినిట్స్ ఆఫ్ మీటింగ్ వంటి రికార్డులను దర్యాప్తు సంస్థలు కోర్టు ముందుంచాల్సి ఉంటుంది.ఇక ఈ కేసులో అత్యంత సంక్లిష్టమైన అంశం ? నగదు లావాదేవీల నిరూపణ . లిక్కర్ స్కామ్‌లో వేల కోట్ల రూపాయల ముడుపులు మారాయని ఆరోపిస్తున్నప్పుడు, ఆ డబ్బు ఎక్కడి నుండి బయలుదేరింది, ఏ హవాలా, బ్యాంకింగ్ మార్గాల ద్వారా పయనించింది, చివరకు అది జగన్మోహన్ రెడ్డికి లేదా ఆయన కుటుంబ సంస్థలకు, ట్రస్టులకు ఎలా చేరింది అనే విషయాన్ని పక్కాగా నిరూపించాల్సి ఉంటుంది. ఒకవేళ కేవలం అధికారులు రూ. 3200 కోట్లు జగన్‌కు చేరాయి అని వాంగ్మూలంలో చెప్పినప్పటికీ, దానికి సంబంధించిన ఫైనాన్షియల్ ట్రయిల్, ఆస్తుల జప్తు లేదా డిజిటల్ ప్రూఫ్స్ చూపించకపోతే, కేసు విచారణ దశలో చెల్లాచెదురయ్యే ప్రమాదం ఉంది. ప్రస్తుతం సిట్ , దర్యాప్తు సంస్థలు అనుసరిస్తున్న వ్యూహం ప్రకారం.. ముందస్తుగా అధికారుల నుంచి కుట్ర కోణాన్ని సేకరించి, ఆ తర్వాత ప్రివెన్షన్ ఆఫ్ కరప్షన్ యాక్ట్, మనీ లాండరింగ్ కోణాల్లో నిధులను వెలికితీసే పనిలో ఉన్నారు. అధికారులను బెదిరించి లేదా ఒత్తిడి తెచ్చి సీఎంవో బాధ్యత వహించేలా నిర్ణయాలు తీసుకున్నారని ఆధారాలు లభిస్తే, కుట్రలో భాగస్వామిగా, లబ్ధిదారుగా జగన్‌ను కేసులో ం1గా చేర్చే అవకాశాలు మెండుగా ఉన్నాయి మాజీ అధికారుల వాంగ్మూలాలు కేసును మలుపు తిప్పిన మాట నిజమే అయినా, అది జగన్మోహన్ రెడ్డి అరెస్టు లేదా ం1గా మార్చేందుకు కేవలం ఒక సపోర్టింగ్ పిల్లర్ మాత్రమే. ఈ వాంగ్మూలాల ఆధారంగా ప్రభుత్వం, సీఐడీ లేదా సిట్ బృందాలు క్షేత్రస్థాయిలో ఎంతవరకు పక్కాగా నగదు మార్పిడి రికార్డులు, డిజిటల్ ఆధారాలు, హవాలా లింకులను కోర్టు ముందు ఉంచుతాయో అనే దానిపైనే ఈ కేసు భవిష్యత్తు మరియు జగన్ లీగల్ భాగస్వామ్యం ఆధారపడి ఉంటుంది

DISTRICT RURAL DEVELOPMENT AGENCY (DRDA), NTR DISTRICT

RECRUITMENT NOTIFICATION (Contract basis for 7 months) – SWAYAM AP

Applications are invited from **eligible and interested candidates** for the following positions under **SWAYAM AP – Signature Stores & Fulfilment Centre (FC)**:

S No	Position	No. of Posts	Eligibility
1	Manager-cum-Store Sales – Signature Store	4	Graduate; diploma or certification in supply chain 2 years of relevant experience
2	Security Guard – Signature Store	4	Minimum 10th pass; prior experience as a security guard preferred
3	FC Manager – Fulfilment Centre	2	Graduate; diploma or certification in supply chain 2 years of relevant experience
4	Security Guard – Fulfilment Centre	2	Minimum 10th pass; prior experience as a security guard preferred

Eligibility: As prescribed for the respective position.
Selection: Shortlisted eligible candidates will be called for the selection process.
Application: Candidates may submit their updated Resume/CV along with relevant educational and experience certificates.
Salary: will be discussed with the selected staff members at the time of recruitment

For details & submission of applications, contact:
Mr. Srinivas Ammisetty, DPM, NTR District
District Rural Development Agency (DRDA), NTR District

Last Date for Application: 7th Sep 2026

Sd/-
Project Director (PD)
DRDA, NTR District

సీఈసీ రాజీనామా చేయాల్సిందే



ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్) ప్రక్రియకు సంబంధించి వెలువడిన వార్తా కథనాల దృష్ట్యా ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామాను చేయాలని 'కాక్రోచ్ జనతా పార్టీ' (సీజేపీ) డిమాండ్ చేసింది. లేని పక్షంలో దేశవ్యాప్తంగా నిరసనలు చేపడతామని సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే గురువారం హెచ్చరించారు. అక్టోబర్ 2 నుంచి దిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆందోళన నిర్వహిస్తామని పేర్కొన్నారు. ముంబయి ప్రెస్ క్లబ్‌లో జరిగిన సమావేశంలో దీప్కే ఈ మేరకు వ్యాఖ్యానించారు. "జజుజ జ్ఞానేశ్? కుమార్ రాజీనామా చేయాలి. ఆయనపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి. ఆయన పదివి నుంచి వైదొలిగే వరకు నిరసనలు కొనసాగుతాయి. గోవా, కర్ణాటక, బంగాల్, ఉత్తర్?ప్రదేశ్, బిహార్, ఝార్ఖండ్? రాష్ట్రాల్లో నిరసనలు చేపడతాం. వీటితో పాటు దిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కూడా నిరసన చేపడతాం. అలాగే జజుజ నియామకం పారదర్శకంగా జరగాలి. ఇందులో పౌర సమాజం భాగస్వామ్యం ఉండాలి." ఎస్ఐఆర్ ప్రక్రియపై ఎన్నికల కమిషన్‌లో విభేదాలున్నాయంటూ ఇటీవల మీడియాలో వార్తలు వెలువడ్డాయి. దీంతో రాజకీయపరంగా తీవ్ర దుమారం రేగింది. ఎన్నికల కమిషనర్లు సుఖ్బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి పది నెలల కాలంలో కనీసం 14 సందర్భాల్లో అభ్యంతరాలు వ్యక్తం చేశారని ఆరోపణలు వచ్చాయి. అయితే, ఈ అంశంపై అనేక ప్రతిపక్ష పార్టీలు జ్ఞానేశ్? కుమార్‌పై విమర్శలు గుప్పించాయి. సీఈసీ రాజీనామాను డిమాండ్ చేశాయి. ఇది జరిగిన కొద్దిరోజులకే ఎన్నికల సంఘం పూర్తి స్థాయి సమావేశం నిర్వహించింది. ఓటర్ల జాబితాల ూ×=తో సహా అన్ని నిర్ణయాలను ముగ్గురు సభ్యుల కమిషన్ ఏకగ్రీవంగా తీసుకుందని ఈసీ ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. మరోవైపు, మహారాష్ట్ర నవనిర్మాణ సేన (ఎంఎన్ఎస్) శివసేన (యూబీటీ) అక్టోబర్ 4న ముంబయిలో ఈసీకి వ్యతిరేకంగా నిరసన ర్యాలీని చేపట్టనున్నాయి.

సీఈసీపై మమతా విమర్శలు

ఇదిలా ఉండగా, సీఈసీ జ్ఞానేశ్? కుమార్?పై బంగాల్? మాజీ ముఖ్యమంత్రి, తృణమూల్? అధినేత్రి మమతా బెనర్జీ తీవ్ర విమర్శలు గుప్పించారు. జ్ఞానేశ్ కుమార్?ను 'వానిష్? కుమార్'(అదృశ్యం చేసే వ్యక్తి) అని సంబోధించారు. ప్రజల హక్కులను మాయం చేసిన ఆయన్ను ప్రజలు ఎన్నటికీ క్షమించరని వ్యాఖ్యానించారు. అలాగే, బంగాల్‌లో ఓటర్ల తొలగింపు జరిగిందని ఆమె ఆరోపించారు. ముఖ్యంగా టీఎంసీ గెలిచిన ప్రాంతాల్లోనే అధిక సంఖ్యలో ఓటర్ల తొలగింపులు జరిగాయని దుయ్యబట్టారు. అయితే, బంగాల్‌లో నిర్వహించిన ఎస్?ఐఆర్? ప్రక్రియను టీఎంసీ మొదటి నుంచీ వ్యతిరేకించిందని, ఆ ప్రక్రియను కేంద్రీకృత విధానంలో నిర్వహించిందని ఆరోపించారు. "ఈ విషయంపై మేం కోర్టుకు వెళ్లాం, కానీ న్యాయం దక్కలేదు. బాధితులైన 100 మందితో కలిసి ఈసీని కలిసేందుకు వెళ్లాం, కానీ వారు మమ్మల్ని అవమానించారు" అని మమత ఆరోపించారు. ఇక, కేంద్ర ప్రభుత్వం 2023లో ప్రవేశపెట్టిన 'చీఫ్ ఎలక్షన్ కమిషనర్, ఇతర ఎన్నికల కమిషనర్ల చట్టం' లోని కొన్ని నిబంధనలపై మమత ప్రశ్నలు లేవనెత్తారు.

మరో 15 రోజుల్లో ఈశాన్య రుతుపవనాలు రాక



దేశంలోకి ఈశాన్య రుతుపవనాలు అక్టోబర్ 15- అక్టోబర్ 21 మధ్య ప్రవేశించే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) తెలిపింది. అదే సమయంలో నైరుతి రుతుపవనాలు రాబోయే రెండు- మూడు రోజుల్లో ముగియనున్నాయని వెల్లడించింది. చెన్నైలోని పల్లికరణైలో ఉన్న నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓషన్ టెక్నాలజీలో ఈశాన్య రుతుపవనాల అంచనాకు సంబంధించి వివిధ శాఖల ప్రతినిధులతో ఒక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ఐఎండీ చీఫ్ మృత్యుంజయ మహాపాత్ర, తమిళనాడు రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖ కమిషనర్ చంద్రమోహన్ ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. ఈశాన్య రుతుపవనాలకు సంబంధించి ఐఎండీతో కలిసి చెన్నై వాతావరణ శాఖ ఇలాంటి సమావేశాన్ని నిర్వహించడం ఇదే మొదటిసారి.

ఈ కార్యక్రమంలో ఐఎండీ చీఫ్ మహాపాత్ర కీలక వ్యాఖ్యలు చేశారు. "ఈశాన్య రుతుపవనాలు అక్టోబర్ 15- 21 మధ్య ప్రారంభమయ్యే ఛాన్స్ ఉంది. అదే సమయంలో నైరుతి రుతుపవనాలు మరో 2-3 రోజుల్లో ముగియనున్నాయి. ఈశాన్య రుతుపవనాల కాలంలో దక్షిణ ద్వీపకల్ప భారతదేశంలో సాధారణ వర్షపాతం నమోదవుతుంది. దక్షిణ తమిళనాడు, దక్షిణ కేరళలో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం కురిసే అవకాశం ఉంది. అక్టోబర్ నెలలో దక్షిణ తమిళనాడు, ఉత్తర తమిళనాడులోని కొన్ని ప్రాంతాలు, కేరళలోని కొండ ప్రాంతాల్లో సాధారణ లేదా సాధారణం కంటే అధిక వర్షాలు కురిసే ఛాన్స్ ఉంది. నవంబర్ చివరి వరకు ఎల్ నినో ప్రభావం బలంగా ఉంటుంది. రుతుపవనాల సమయంలో దక్షిణ ద్వీపకల్పంలోని చాలా ప్రాంతాలలో గరిష్ట, కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. ఈ సంవత్సరం ఎల్ నినో ప్రభావం చాలా బలంగా ఉంది. ఇది నవంబర్ చివరి వరకు బలంగా ఉండి, ఆ తర్వాత క్రమంగా తగ్గుముఖం పడుతుంది. అయితే ఈ ఎల్ నినో ప్రభావం 2027 మార్చి వరకు కొనసాగవచ్చు." అని మహాపాత్ర వ్యాఖ్యానించారు.

'ఆ ప్రాంతాల్లో తుపాను ప్రభావం తక్కువ'

ప్రస్తుతం ఎల్ నినో తటస్థ స్థితిలో ఉందన్నారు ఐఎండీ చీఫ్ మహాపాత్ర. అయితే రాబోయే కొద్ది నెలల్లో పాజిటివ్ దశకు మారుతుందని అంచనా వేశారు. తుపానుల దక్షిణ దిశగా ఏర్పడతాయని పేర్కొన్నారు. దీంతో దక్షిణ ఏపీ, తమిళనాడు, పుదుచ్చేరి, కేరళ వంటి దక్షిణ ప్రాంతాలపై తుపాను ప్రభావం తక్కువగా ఉంటుందన్నారు. వాతావరణ పరిస్థితులపై 2021 నుంచి ఐఎండీ కచ్చితమైన అంచనాలను వేస్తోందని చెప్పారు. 2016--2020 కాలంలో వాతావరణ శాఖ అంచనాల్లో లోపం 7.9 శాతంగా ఉండగా, 2021--2025 కాలంలో అది 2.2 శాతానికి తగ్గిందని గుర్తు చేసుకున్నారు. ఇది అంచనాల కచ్చితత్వంలో గణనీయమైన పెరుగుదలను సూచిస్తుందని అన్నారు.

అలా చేయడం వల్ల ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించొచ్చు : చంద్రమోహన్

ప్రకృతి వైపరీత్యాలను మనం పూర్తిగా నివారించలేకపోయినప్పటికీ సరైన స్పందన, ముందస్తు జాగ్రత్తల ద్వారా ప్రాణ, ఆస్తి నష్టాన్ని గణనీయంగా తగ్గించవచ్చని తమిళనాడు రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖ కమిషనర్ చంద్రమోహన్ అభిప్రాయపడ్డారు. సమీకృత ప్రణాళిక, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, వివిధ రంగాల ఉమ్మడి కృషి కారణంగా గతంతో పోలిస్తే తమిళనాడులో విపత్తుల తీవ్రత క్రమంగా తగ్గిందని గుర్తు చేశారు. రుతుపవనాల సన్నద్ధత చర్యలకు వాతావరణ సూచనలే ప్రధాన ఆధారమని పేర్కొన్నారు. గత 150 ఏళ్లలో భారత వాతావరణ శాఖ తన సూచనా సామర్థ్యాలను ఎంతో మెరుగుపరుచుకుందన్నారు. ముఖ్యంగా ఇప్పుడు గ్రామ స్థాయి వరకు కూడా కచ్చితమైన వాతావరణ సమాచారాన్ని అందించే స్థాయికి చేరుకుందని కొనియాడారు.

"తమిళనాడు డిజాస్టర్ రిస్క్ రిడక్షన్ ఏజెన్సీ రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1,400 ఆటోమేటిక్ వర్షమాపక యంత్రాలను, 100కు పైగా ఆటోమేటిక్ వాతావరణ కేంద్రాలను ఏర్పాటుచేసింది. ఈ ఏడాది మరో 1,000 వర్షమాపక యంత్రాలను ఏర్పాటు చేయనున్నాం. అలాగే భవిష్యత్తులో ప్రతి గ్రామ పంచాయతీలోనూ ఒక వర్షమాపక యంత్రాన్ని ఏర్పాటు చేయాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాం. ఈ సాంకేతికత సహాయక, పునరావాస చర్యలను ముందుగానే ప్రణాళిక చేసుకోవడంలోనూ, ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించడంలోనూ ఉపయోగపడుతుంది. ఈశాన్య రుతుపవనాలను ఎదుర్కొనేందుకు తమిళనాడు సీఎం విజయ్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిల్లా కలెక్టర్లతో క్రమం తప్పకుండా సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నారు. " అని చంద్రమోహన్ స్పష్టం చేశారు.

కెప్టెన్ మచ్చర్‌ను చూసి భారతదేశం గర్విస్తోంది



ప్రాణాలకు తెగించి 174 మంది ప్రయాణికుల ప్రాణాలు కాపాడిన భారత పైలట్ కెప్టెన్ స్మిత్ మచ్చర్‌పై ధైర్యసాహసాలను ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసించారు. మచ్చర్‌ను 'హీరో'గా అభివర్ణించిన ప్రధాని దేశం మొత్తం స్మిత్‌ను చూసి గర్విస్తోందని పేర్కొన్నారు. ప్రమాదం ఎదురైన సమయంలో, తీవ్రంగా గాయపడినప్పటికీ ఇతరుల ప్రాణాలను రక్షించేందుకు మచ్చర్ గొప్ప ధైర్యసాహసాలను ప్రదర్శించారని కొనియాడారు. ఆయన తెగువ ప్రయాణికుల ప్రాణాలను కాపాడటంతో పాటు పెను విషాదాన్ని అడ్డుకుందన్నారు. ఆయన వేగంగా కోలుకుని, మరింత సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని ప్రార్థిస్తున్నాన్నట్లు పేర్కొన్నారు. "కెప్టెన్ స్మిత్ మచ్చర్ ఒక హీరో. అత్యంత తీవ్రమైన ప్రమాదాన్ని ఎదుర్కొంటూ, తీవ్రంగా గాయపడినప్పటికీ, ఇతరుల ప్రాణాలను కాపాడటానికి ఆయన అపారమైన ధైర్యాన్ని, అచంచలమైన సంకల్పాన్ని ప్రదర్శించారు. ఆయన శౌర్యం వందలాది ప్రాణాలను కాపాడి, ఒక పెద్ద విషాదాన్ని నివారించింది. కెప్టెన్ మచ్చర్‌ను చూసి భారతదేశం గర్విస్తోంది. ఆయన త్వరగా కోలుకోవాలని, నూతన శక్తిని పొంది మంచి ఆరోగ్యంతో ఉండాలని ప్రార్థిస్తున్నాం." కెప్టెన్ స్మిత్ మచ్చర్ భార్య, తల్లిదండ్రులతో కూడా ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడారు. వందలాది మంది ప్రయాణికుల ప్రాణాలను కాపాడిన కెప్టెన్ స్మిత్ మచ్చర్ ధైర్యసాహసాలను, సమయస్ఫూర్తిని ప్రశంసించారు. అంతే కాకుండా ఆయన కుటుంబానికి భారతదేశం తరఫున సాధ్యమైన అన్ని సహాయ సహకారాలను అందిస్తామని హామీ ఇచ్చారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా కెప్టెన్ స్మిత్ మచ్చర్‌పై ప్రశంసల వర్షం కురిపించారు. తన పరిస్థితి విషమంగా ఉన్నప్పటికీ విమానాన్ని కూల్చివేసే కుట్రను అడ్డుకోవడంలో ఎంతో సమయస్ఫూర్తితో వ్యవహరించారని కొనియాడారు. మచ్చర్‌ను ట్రంప్ ఒక హీరోగా అభివర్ణించారు. ఘటనపై ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుతో తాను మాట్లాడానన్న ట్రంప్ మచ్చర్‌కు సాయం చేసిన తోటి ప్రయాణికులను అభినందించారు. విమానం నడపడంలో ఎలాంటి అనుభవం లేని ఓ ఇజ్రాయెల్ ప్రయాణికుడు నిందితుడిని నిలువరించడంతో సాయపడ్డాడని ట్రంప్ తెలిపారు. ఆ ప్రయాణికుడు చేసిన సాహసం అద్భుతమని ట్రంప్ కొనియాడారు. "ఇది నమ్మశక్యం కాని కథ అని నేను అనుకుంటున్నాను. అయితే, ఈ సంఘటనపై నేను ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుతో సుదీర్ఘంగా మాట్లాడాను. కో-పైలట్ బహుశాఉగ్రవాది లేదా ఒక పిచ్చివాడై ఉండొచ్చని అనిపిస్తోంది. అతడు పైలట్ (కెప్టెన్ స్మిత్ మచ్చర్)ను కత్తితో పొడిచాడు. పైలట్ పరిస్థితి చాలా విషమంగా ఉంది. కానీ అతడు (మచ్చర్) అద్భుతమైన సమయస్ఫూర్తితో కాక్‌పిట్ తలుపు తెరిచాడు. ఒక రకంగా అతడు?? (మచ్చర్) ఒక హీరో అని చెప్పాలి. మీకు తెలుసు కదా కాక్‌పిట్ తలుపులు దృఢమైన ఉక్కుతో చేస్తారు. బయట నుంచి వాటిని ఎవరూ తెరవలేరు. ఆ స్థితిలో కూడా అతడు(మచ్చర్) కాక్‌పిట్ తలుపును తెరిచి గట్టిగా అరవగలిగాడు" దుబాయ్ నుంచి ఇజ్రాయెల్‌లోని టెల్ అవీవ్ నగరానికి వెళ్తున్న విమానంలో ఈ ఘటన జరిగింది. విమానాన్ని కూల్చివేయడానికి ప్రయత్నించిన అతిడి కో-పైలట్ కెప్టెన్ మచ్చర్‌పై కత్తితో దాడి చేశాడు. ఈ దాడిలో ఆయన తీవ్రంగా గాయపడ్డారు. అయినప్పటికీ మచ్చర్ కాక్పిట్ తలుపును అన్‌లాక్ చేయగలిగారు. దీంతో ప్రయాణికులు, సహాయక సిబ్బంది వెంటనే దాడి చేసిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం విమానాన్ని దారి మళ్లించి సౌదీ అరేబియాలో సురక్షితంగా ల్యాండ్ చేశారు. ప్రస్తుతం కెప్టెన్ మచ్చర్ సౌదీ అరేబియాలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం స్థిరంగా ఉందని సౌదీ అరేబియాలోని భారత రాయబార కార్యాలయం వెల్లడించింది. విమానంలో ఉన్న ప్రయాణికుడు అల్మోగ్ ఇటాలీ ఘటన సమయంలో నెలకొన్న భయానక పరిస్థితిని వివరించారు. ఘర్షణ సమయంలో విమానం ఒక్కసారిగా కిందకు దూసుకెళ్లడంతో ప్రయాణికుల్లో ఆందోళన నెలకొందని చెప్పారు. విమానం 20 నుంచి 30 సెకన్ల పాటు తీవ్రంగా కుదుపులకు గురైందని, ఆ తర్వాత కొంత కుదుటపడిందన్నారు.

భారత రాయబార కార్యాలయాల ప్రశంసలు

కెప్టెన్ మచ్చర్ ధైర్యాన్ని ఫ్రాన్స్‌లోని భారత రాయబార కార్యాలయం కూడా ప్రశంసించింది. కత్తిపోటుకు గురైన తర్వాత ఆయన ఎదురుతిరిగి పోరాడారని పేర్కొంది. భారత్‌లోని ఇజ్రాయెల్ రాయబారి రూవెన్ అజార్ కూడా కెప్టెన్ మచ్చర్‌కు సంఘీభావం తెలిపారు. విమానంలో ఉన్న వారి ఉమ్మడి ప్రయత్నాలను ప్రశంసించారు. అమెరికాలోని భారత రాయబారి వినయ్ మోహన్ క్వాత్రా కూడా మచ్చర్ ధైర్యాన్ని కొనియాడారు. ఇదిలా ఉండగా ప్రముఖ విమానయాన సంస్థ ఫ్లైదుబాయ్ ఇజ్రాయెల్‌కు వెళ్లే, అక్కడి నుంచి వచ్చే తన అన్ని విమాన సర్వీసులను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు సమాచారం.

లక్షలాది యువత ఆకాంక్షలకు ప్రతీక యూపీఎస్సీ

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) వందేళ్ల ప్రస్థానం లక్షలాది మంది యువత ఆకాంక్షలకు, దేశ ప్రజల నమ్మకానికి ప్రతీక అని ప్రధాని నరేంద్ర మోదీ కొనియాడారు. గురువారం ఢిల్లీలోని భారత్ మండపంలో జరిగిన యూపీఎస్సీ శతాబ్ది ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూపీఎస్సీ శతాబ్ది స్మారక నాణెం, పోస్టల్ స్టాంప్‌తో పాటు '100 ల్యాండ్‌మార్క్ జడ్జిమెంట్స్' అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. నిన్న జరిగిన ఒక విమాన ప్రమాద ఘటనలో అసాధారణ ధైర్య సాహసాలు ప్రదర్శించిన భారత పైలట్, కెప్టెన్ స్మిత్ మచ్చర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. "నిన్న జరిగిన ఘటనలో భారత పైలట్ కెప్టెన్ స్మిత్ చూపిన ధైర్యం, సమయస్ఫూర్తి, నిబద్ధత ప్రశంసనీయం. ఇజ్రాయెల్ ప్రధాని చెప్పినట్లుగా, 9/11 తరహా ఘోర విషాదాన్ని ఒక భారతీయుడు అడ్డుకున్నాడు" అని మోదీ అన్నారు. స్మిత్ ఘనత మనందరికీ గర్వకారణమని, తాను ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడానని తెలిపారు. ప్రస్తుతం చికిత్స పొందుతున్న స్మిత్ సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని దేశ ప్రజలందరూ ప్రార్థించాలని పిలుపునిచ్చారు. యూపీఎస్సీ వందేళ్ల ప్రస్థానంపై మోదీ మాట్లాడుతూ.. "ఇది కేవలం ఒక సంస్థ వందేళ్లు పూర్తి చేసుకోవడం కాదు, ఇది లక్షలాది యువత ఆశయాల వేదిక. ప్రతి భారతీయుడు ఈ సంస్థపై ఉంచిన అచంచల విశ్వాసానికి ఇది నిలువుటద్దం. ఈ సంస్థను ఉన్నత శిఖరాలకు చేర్చిన ప్రతి ఒక్కరికీ నా అభినందనలు" అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సివిల్ సర్వీసుల చరిత్రను, మహనీయుల సేవలను మోదీ గుర్తుచేసుకున్నారు. "1920లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఈ పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు. ఆనాడు బ్రిటిష్ పాలన ఉన్నప్పటికీ ఆయన సంస్కృతంలో పేపర్ రాశారని ఇక్కడి గ్యాలరీలో చూశాను. అదేవిధంగా, దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశాన్ని నడపడంలో సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ కీలక పాత్ర పోషించారు. స్వతంత్ర భారతానికి అవసరమైన 'ఉక్కు చట్రాన్ని' (స్టీల్ ఫ్రేమ్) సర్దార్ పటేల్ అందించారు. ఈ సంస్థను దేశానికి ఒక ప్రధాన స్తంభంగా తీర్చిదిద్దారు" అని మోదీ వివరించారు. 1926 అక్టోబర్ 1న పబ్లిక్ సర్వీస్ కమిషన్‌గా ప్రారంభమైన ఈ సంస్థ, శతాబ్ద కాలంలో ఎన్నో మార్పులకు లోనై స్వతంత్ర రాజ్యాంగబద్ధ సంస్థగా రూపుదిద్దుకుందని ప్రధాని గుర్తుచేశారు. గతేడాది అక్టోబర్ 1న ప్రారంభమైన శతాబ్ది ఉత్సవాలు ఈ కార్యక్రమంతో ముగిశాయి. సెప్టెంబర్ 30, అక్టోబర్ 1 తేదీల్లో రెండు రోజుల పాటు జరిగిన ఈ వేడుకల్లో వివిధ రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్ల చైర్మన్లు, సభ్యులు, కేంద్ర ప్రభుత్వ సీనియర్ అధికారులు, విద్యావేత్తలు, యూపీఎస్సీ అధికారులు పాల్గొన్నారు.

ఫారం- 6లో మార్పులకు ఎవరు ఆదేశించారు?

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్) ప్రక్రియపై రాజకీయం దుమారం రేగుతోంది. ఈ క్రమంలో కేంద్ర ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గురువారం ప్రశ్నల వర్షం కురిపించారు. కొత్త ఓటర్ల నమోదు కోసం ఉపయోగించే ఆన్‌లైన్ ఫారం- 6 మార్పులపై ఎక్స్ వేదికగా ప్రశ్నలు లేవనెత్తారు. "ఆన్‌లైన్ ఫారం-6లో జరిగిన మార్పులు చట్టవిరుద్ధంగా జరిగాయి. ఈ విషయాన్ని ఎన్నికల సంఘంలోని కమిషనర్లే స్వయంగా చెప్పారు. ఆ మార్పులు చేయాలని టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) ను ఎన్నికల సంఘంలో ఎవరు ఆదేశించారు దీనిపై టీసీఎస్ సంస్థలో ఎవరు సంతకం చేశారు? ఈ మార్పులు చేయడానికి ఆ సంస్థపై ఎవరైనా ఒత్తిడి తీసుకొచ్చారా?"

డిక్లరేషన్ ఫారాన్ని ఉపసంహరించుకున్న ఈసీ

ఈసీఐనెట్ పోర్టల్‌లోని ఆన్‌లైన్ ఫారం- 6లో, మునుపటి ఎస్ఐఆర్ ఓటర్ల జాబితాకు సంబంధించిన ఒక అదనపు ప్రకటనను చేర్చారు. ఆ ప్రకటన ప్రకారం, దరఖాస్తుదారు పేరు గానీ, వారి తల్లిదండ్రులు లేదా తాతముత్తాతల పేర్లు గానీ మునుపటి ఎస్ఐఆర్ జాబితాలో ఉన్నాయా? లేదా? అనే సమాచారాన్ని ఈసీ కోరింది. దీంతో ఈ అంశంపై రాజకీయంగా తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ నేపథ్యంలో ఫారం- 6 గురించి ఈసీ ఇటీవల కీలక ప్రకటన చేసింది. ఎస్ఐఆర్ పూర్తైన రాష్ట్రాల్లో కొత్తగా దరఖాస్తు చేసుకునే ఓటర్లు ఇక నుంచీ ఫారం-6కు అదనంగా డిక్లరేషన్ ఫారాన్ని ఈసీ ఉపసంహరించుకుంది.

'యువతను ఓటరు జాబితా నుంచి తొలగించడానికే ఈ అడ్డంకి'

మరోవైపు, ఆన్‌లైన్ ఫారం-6 లో తీసుకొచ్చిన మార్పులు పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, కమ్యూనికేషన్స్ ఇన్‌ఛార్జ్ జైరాం రమేశ్ గురువారం ఎక్స్ వేదికగా ఆరోపించారు. కొత్తగా ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకునే యువకులు (జెన్ ఓటర్లు) తమ తల్లిదండ్రులు లేదా తాతముత్తాతల పేర్లను పాత ఓటర్ల జాబితాతో లింక్ చేయాలనే నిబంధన వెనుక ఒక వ్యూహం ఉందని ఆరోపించారు. మొదటిసారి ఓటు హక్కు పొందే యువతను ఓటర్ల జాబితా నుంచి తొలగించడానికి ఈ అడ్డంకిని సృష్టించారని దుయ్యబట్టారు. ఈ మొత్తం వ్యవహారం వెనుక ప్రధానమంత్రి, హోంమంత్రి ప్రమేయం ఉందని ఆయన ఆరోపించారు. ఇదిలా ఉండగా, ఎస్ఐఆర్ ప్రక్రియ, ఎన్నికల సంఘం పనితీరు గురించి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నేతృత్వంలో బుధవారం ఇండి కూటమి సమావేశం నిర్వహించింది. అందులో పలు కీలక విషయాల గురించి చర్చలు జరిపింది. ఈవీఎంలను రద్దు చేసి మళ్లీ పాత పద్ధతిలో బ్యాలెట్ పేపర్లతో ఎన్నికలు నిర్వహించాలని డిమాండు చేసింది. అలాగే, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలనే డిమాండ్‌పై ప్రతిపక్ష కూటమి చర్చించింది. మూడున్నర గంటలకు పైగా జరిగిన ఆ సమావేశంలో 19 రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు. ఎస్?ఐఆర్?లో జరిగిన అవకతవకల గురించి, అక్టోబర్ 6న ప్రతిపక్ష ఎంపీలందరూ ఎన్నికల కమిషన్ వద్దకు పాదయాత్ర చేయాలని, అనంతరం రాష్ట్రపతిని కలవాలని నిర్ణయించుకున్నారు. తమకు తెలియకుండా లేదా తమ సిఫార్సు లేకుండా ూ×=పై నిర్ణయాలు, ఉత్తర్వులు జారీ అయ్యాయని, ఎన్నికల కమిషనర్లు సంధు, జోషి ఆరోపించినట్లు వార్తలు వచ్చాయి. గత 10 నెలల్లో కనీసం 14 సార్లు రికార్డులో అభ్యంతరం వ్యక్తం చేశారని కథనాలు పేర్కొన్నాయి.

9వ తరగతి పాఠ్యపుస్తకంలో కీలక మార్పులు

విద్యార్థులకు చిన్న వయసు నుంచే ఆర్థిక నిర్వహణపై అవగాహన కల్పించేలా నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు 9వ తరగతి పాఠ్య పుస్తకాల్లోని సిలబస్‌లో కీలక మార్పులు చేసింది. తొలిసారిగా 9వ తరగతి నుంచే వ్యక్తిగత ఆదాయ పన్ను (పర్సనల్ ఇన్‌కం టాక్స్) టాపిక్‌ను చేర్చింది. పన్నులను నిజాయతీగా, నిర్దిష్ట సమయంలోగా చెల్లించడం ప్రతి పౌరుడి ముఖ్యమైన బాధ్యత అనే సందేశాన్ని కూడా పాఠ్యపుస్తకంలో ప్రస్తావించింది . 'అండర్‌స్టాండింగ్ సొసైటీ: ఇండియా అండ్ బియాండ్- పార్ట్ 2) పేరుతో రూపొందించిన 9వ తరగతి సోషల్ సైన్స్ పుస్తకాన్ని మంగళవారం రోజు విడుదల చేశారు. కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమై దాదాపు 6 నెలల తర్వాత ఈ పుస్తకం అందుబాటులోకి వచ్చింది. ఈ పుస్తకంలోని మొదటి భాగాన్ని జూన్ నెలలోనే విడుదల చేశారు. మరోవైపు క్రీస్తు శకం 1000 నుంచి 1700 మధ్యకాలంలో భారతీయ దేవాలయాల ప్రాముఖ్యంపైనా ప్రత్యేక ఛాప్టర్‌ను చీజజు=ు తీసుకొచ్చింది. వాస్తవానికి ఇన్‌కం టాక్స్ అనేది కాస్త క్లిష్టమైన సబ్జెక్ట్. ఆదాయాన్ని బట్టి ఎంత పన్ను పడుతుంది, తగ్గింపులు, మినహాయింపులు ఎలా ఉంటాయి, టీడీఎస్, టీసీఎస్, టాక్స్ ఫైలింగ్, రిఫండ్ ఇలా చాలా అంశాలు ఉంటాయి. కానీ ఇప్పుడు 9 వ తరగతి నుంచే విద్యార్థులు దీని గురించి తెలుసుకోనున్నారు. ఇక 9వ తరగతి విద్యార్థులు మొదటిసారిగా వాస్తవ పన్ను శ్లాబుల ఆధారంగా ఆదాయ పన్ను ఎలా లెక్కించాలో నేర్చుకునే అవకాశం పొందుతున్నారని చీజజు=ు చీఫ్ దినేశ్ ప్రసాద్ సక్లానీ తెలిపారు. ఇక్కడ కొత్త ఆదాయ పన్ను విధానంలోని టాక్స్ శ్లాబులను టేబుల్ రూపంలో ఇచ్చారు. వాటి ఆధారంగా ఒక వ్యక్తి చెల్లించాల్సిన పన్నును ఎలా లెక్కించాలో దశలవారీగా వివరించారు. అయితే పాత పన్ను విధానం గురించి ప్రస్తావించకపోవడం గమనార్హం. ప్రస్తుతం పాత, కొత్త రెండు రకాల పన్ను విధానాలు అమల్లో ఉన్నాయి. కానీ 2023, ఏప్రిల్ 1 నుంచే కొత్త పన్ను విధానాన్ని డిఫాల్ట్‌గా మార్చారు. అవసరమైతే పాత పన్ను విధానానికి మారొచ్చు. డబ్బును నిర్వహించే ప్రయాణం చిన్నతనం నుంచే ప్రారంభమవుతుందని 'మేనేజింగ్ యువర్ పర్సనల్ ఫైనాన్సెస్' అనే అధ్యాయంలో వివరించారు. ఇక్కడ డబ్బును సమర్థంగా నిర్వహించడం అంటే ఎక్కువ సంపాదించడం మాత్రమే కాదని, ఖర్చు చేయడం, పొదుపు, పెట్టుబడులు, రిస్క్ నుంచి రక్షణ, బాధ్యతాయుతంగా లోన్లు తీసుకోవడం, పన్నులు చెల్లించడం వంటి అంశాల్లో సరైన నిర్ణయాలు తీసుకోవడం కూడా అందులో భాగమేనని ఈ పుస్తకంలో ప్రస్తావించారు. ఈ పుస్తకంలో ఆర్థిక నిర్వహణకు సంబంధించిన 'పిల్లర్స్ ఆఫ్ పర్సనల్ ఫైనాన్స్' అనే విభాగాన్ని కూడా చేర్చారు.

ఎన్టీఆర్ భరోసాతో పేదల సామాజిక భద్రత

జిల్లాలో 2,23,883 మంది లబ్ధిదారులకు రూ. 86.59 కోట్లు

పెన్షన్ల పంపిణీలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



విజయవాడ, మహానగర్

స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాల సాధనకు అనుగుణంగా పేదలకు సామాజిక భద్రత కల్పించేందుకు, పేదరిక నిర్మూలనకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల ఫలాలను అర్హుల ఇంటివద్దకే అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. గురువారం విజయవాడ అర్బన్, మధురానగర్ లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ పాల్గొన్నారు. లబ్ధిదారులతో మాట్లాడి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్న తీరుపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పారదర్శకంగా, ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధిపొందుతున్న వారు వాటిని సద్వినియోగం చేసుకుని తమ కుటుంబాల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. జిల్లాలో 2,23,883 మంది లబ్ధిదారులకు రూ. 86.59 కోట్లు మేర పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. వయోవృద్ధులు, విభిన్న ప్రతిభావంతులు, ఇతర లబ్ధిదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బంది ఇంటిదగ్గరే పెన్షన్లు అందిస్తున్నట్లు వివరించారు. పంపిణీ సమయంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ ఏఎన్వీ నాంచారరావు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక పింఛన్ల సందడి



ఆగిరిపల్లి, మహానగర్

మండలంలోని ప్రతి గ్రామంలో గురువారం సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఆగిరిపల్లి గ్రామంలో మండల అభివృద్ధి అధికారి అబ్దుల్ సలాం, సచివాలయ సిబ్బంది సుప్రియ లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. ప్రభుత్వం మంజూరు చేసిన సామాజిక భద్రతా పింఛన్లను అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో అందించేందుకు అధికారులు, సచివాలయ సిబ్బంది చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా గ్రామంలో ఇప్పటివరకు 90 శాతం మంది లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేసినట్లు అధికారులు తెలిపారు. మిగిలిన లబ్ధిదారులకు కూడా త్వరితగతిన పింఛన్లు అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి పింఛన్లు అందజేయడంతో వృద్ధులు, దివ్యాంగులు, ఇతర అర్హులైన లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో అబ్దుల్ సలాం మాట్లాడుతూ పింఛన్ల పంపిణీ ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు, సచివాలయ సిబ్బంది సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భక్తుల భద్రతకు ప్రథమ ప్రాధాన్యం



విజయవాడ, మహానగర్

శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో రానున్న దసరా శరన్నవరాత్రి మహోత్సవాల నేపథ్యంలో భక్తుల రద్దీ నియంత్రణ, భద్రతకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తున్నట్లు నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖరబాబు తెలిపారు. గురువారం ఆయన పోలీస్ అధికారులతో కలిసి టోల్‌గేట్ ఓం టర్నింగ్, మహామండపం, మోడల్ గెస్ట్‌హౌస్, హోల్డింగ్ ఏరియాలు, క్యూలైన్లు, వినాయక టెంపుల్ పరిసర ప్రాంతాలను స్వయంగా నడుచుకుంటూ పరిశీలించారు. వినాయక టెంపుల్ వద్ద ఏర్పాటు చేస్తున్న క్యూలైన్ల మార్గాలు, బారికేడింగ్ పటిష్టత, హోల్డింగ్ ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించి, రద్దీ తీవ్రంగా ఉండే సమయాల్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చేపట్టాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. సామాన్య భక్తులు ప్రశాంత వాతావరణంలో అమ్మవారిని దర్శించుకునేలా పోలీస్, దేవస్థానం అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని కమిషనర్ తెలిపారు. ఉత్సవాల్లో అధునాతన సాంకేతికతను వినియోగిస్తూ సీసీటీవీ కెమెరాలు, ఏఐ నిఘా వ్యవస్థ ద్వారా భక్తుల భద్రతను 24 గంటలూ పర్యవేక్షిస్తామని పేర్కొన్నారు. ఈ పరిశీలనలో దేవస్థాన పాలక మండలి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, డీసీపీ జి.రామకృష్ణ, పశ్చిమ ఏసీపీ దుర్గారావు, ట్రాఫిక్ ఏసీపీ పావన్ కుమార్, వన్‌టౌన్ సీఐ గుణరామ్, దేవస్థాన ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎల్.రమ తదితరులు పాల్గొన్నారు.

చేనేత బజారుతో చేనేత వైభవం

క్రాఫ్ట్స్ కౌన్సిల్ సేవలు అభినందనీయం

సంస్కృతి, వారసత్వ సంపద పరిరక్షణకు కృషి

జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



విజయవాడ, మహానగర్

రాష్ట్ర చేనేత, హస్తకళల వైభవాన్ని ముందుకు తీసుకెళ్లడంతో పాటు నేత కార్మికులు, కళాకారులను ప్రోత్సహించే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ క్రాఫ్ట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. విజయవాడలోని పీవీపీ స్క్వేర్ మాల్‌లో క్రాఫ్ట్స్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (సీసీఏపీ) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చేనేత బజారును గురువారం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.. ఆయన సతీమణితో పాటు సీసీఏపీ కార్యదర్శి ఎస్.రంజన, వైస్ ఛైర్‌పర్సన్ బి.సుజాత తదితరులతో కలిసి ప్రారంభించారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని అక్టోబర్ 1 నుంచి 4వ తేదీ వరకు ఉదయం 9.30 గంటల నుంచి రాత్రి 8.30 గంటల వరకు ఈ బజారు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చేనేత, హస్తకళలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, ముఖ్యంగా యువతలో చేనేత, హస్తకళలపై అవగాహన పెంచి, మన సంప్రదాయ కళలను భావితరాలకు అందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. చేతివృత్తులు, చేనేత వస్త్రాల సుస్థిర అభివృద్ధి కోసం ఎలాంటి లాభాపేక్షా లేకుండా క్రాఫ్ట్స్ కౌన్సిల్ కృషిచేస్తోందన్నారు. చేనేత కార్మికులు, హస్తకళాకారుల సంక్షేమం, డిజైన్ అభివృద్ధి, శిక్షణ, మార్కెటింగ్ తదితరాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. వెంకటగిరి, పొందూరు, పెడన తదితర ప్రాంతాల చేనేత వస్త్రాలతో పాటు సంప్రదాయ కళాకృతులను ప్రత్యేక కార్యక్రమాల ద్వారా ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. చేనేత, హస్తకళల పరిరక్షణ, ప్రోత్సాహానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. త్వరలో విజయవాడలో జాతీయ సరస్ అజీవిక మేళా జరగనుందని వెల్లడించారు. కొండపల్లి, ఏటికొప్పాక వంటి అపురూప కళా సంపద పరిరక్షణకూ విశేష కృషిచేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు చేనేత బజారును సందర్శించి చేనేత వస్త్రాలు, హస్తకళా ఉత్పత్తులను కొనుగోలు చేయడం ద్వారా నేత కార్మికులు, కళాకారులకు చేయూతనివ్వాలని కోరారు. కార్యక్రమంలో సీసీఏపీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో దోమల నివారణ చర్యలు



మోపిదేవి, మహానగర్

శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ దాసరి శ్రీరామ వర ప్రసాదరావు ఆధ్వర్యంలో, వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో గురువారం ఆలయ పరిసరాల్లో దోమల నివారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. దోమల లార్వా వృద్ధిని అరికట్టేందుకు ఎబెట్ మందును నీరు నిల్వ ఉన్న ప్రదేశాలు, మురుగు నీటి నిల్వ ప్రాంతాలు, డ్రైనేజీలలో పిచికారీ చేశారు. ఆలయ అంతర్గత ప్రాంతాల్లో ఐఆర్ఎస్ కార్యక్రమంలో భాగంగా ఏసీఎం పౌడర్ నీటిలో కలిపి పిచికారీ చేశారు. దోమల నియంత్రణ కోసం ఫాగింగ్ ద్వారా పొగమందును కూడా స్ప్రే చేశారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ దాసరి శ్రీరామ వర ప్రసాదరావు మాట్లాడుతూ, ఆలయానికి విచ్చేసే భక్తుల సౌకర్యం, ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని స్థానిక వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో దోమల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది కేశవ, నాగేశ్వరరావు, వైద్య ఆరోగ్య శాఖ నుండి ఎం.పి.హెచ్.ఈ.ఓ బాబూరావు, హెల్త్ సూపర్‌వైజర్ తోట సుధాకర్, ఆరోగ్య కార్యకర్తలు షఫీవుల్లా ఖాన్, నరేంద్ర పాల్గొన్నారు.

డిజిటల్ మార్కెటింగ్‌లో ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం



విజయవాడ, మహానగర్

నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సహకారంతో కానూరు తులసినగర్‌లోని ఫెడరల్ స్కిల్ అకాడమీ ట్రైనింగ్ సెంటర్‌లో డిజిటల్ మార్కెటింగ్‌పై ఉచిత సర్టిఫికెట్ శిక్షణ నిర్వహించనున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్. శ్రీనివాసరావు తెలిపారు. శిక్షణ అనంతరం ప్రముఖ ప్రైవేట్ సంస్థల్లో ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఏదైనా గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన 18 నుంచి 30 సంవత్సరాల వయస్సు గల అభ్యర్థులు ఈ శిక్షణకు అర్హులని తెలిపారు. అక్టోబర్ 5 నుంచి శిక్షణ తరగతులు ప్రారంభమవుతాయని వెల్లడించారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు విద్యార్హత ధ్రువపత్రాలు, ఆధార్ కార్డు కాపీ, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలతో కానూరు తులసినగర్‌లోని ఫెడరల్ స్కిల్ అకాడమీ ట్రైనింగ్ సెంటర్‌కు నేరుగా హాజరై నమోదు చేసుకోవాలని సూచించారు. శిక్షణకు సంబంధించిన మరిన్ని వివరాల కోసం 87146 92747, 87146 92748 నంబర్లను సంప్రదించాలని కోరారు. జిల్లా ఉపాధి కల్పన అధికారి సి. మధుభూషణ్ రావు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్. శ్రీనివాసరావు నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

వయోవృద్ధులు సమాజానికి అమూల్య సంపద



వారి అనుభవాలు భావితరాలకు బంగారు బాటలు

వయోవృద్ధుల రక్షణ, గౌరవం, సంక్షేమానికి ప్రభుత్వం అండగా ఉంటోంది

జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విజయవాడ, మహానగర్

వయోవృద్ధులు సమాజానికి అమూల్య సంపద అని, వారి జీవిత అనుభవాలు భావితరాలకు ఎంతో విలువైన మార్గదర్శకాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. వయోవృద్ధులు ఎలాంటి పరిస్థితుల్లోనూ అధైర్యపడవద్దని, వారి రక్షణకు చట్టపరమైన రక్షణలు ఉన్నాయని తెలిపారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎన్టీఆర్ జిల్లా విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి కార్యక్రమాన్ని గురువారం విజయవాడ బందర్ లాకులలోని స్వాతంత్ర్య సమరయోధుల భవనంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.. డీసీపీ కేజీవీ సరిత, రెండో అదనపు జిల్లా జడ్జ్ ఎం.సునీల్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం వయోవృద్ధులకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తోందని పేర్కొన్నారు. పిల్లలు తమ తల్లిదండ్రులను గౌరవించాలని.. వారిపట్ల ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యంగా వ్యవహరించకూడదని సూచించారు. వయోవృద్ధుల పట్ల నిర్లక్ష్యం లేదా చట్టవిరుద్ధంగా వ్యవహరించే వారిపై చట్టప్రకారం చర్యలు తప్పవన్నారు. వయోవృద్ధుల జీవితానుభవాలు కుటుంబానికి, నేటి తరానికి, సమాజానికి ఎంతో విలువైనవని పేర్కొన్నారు. డీసీపీ కేజీవీ సరిత మాట్లాడుతూ వయోవృద్ధులు భావితరాలకు మార్గదర్శకులని, వారి అనుభవాలు సమాజానికి ఎంతో విలువైనవని తెలిపారు. వయోవృద్ధుల భద్రత, గౌరవం, సంక్షేమానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ సందర్భంగా 80 నుంచి 100 సంవత్సరాల వయసున్న పలువురు వయోవృద్ధులతో పాటు వృద్ధాశ్రమాల నిర్వాహకులను ఘనంగా సన్మానించారు. జిల్లా వయోవృద్ధుల సంఘాలు, వృద్ధాశ్రమాలకు చెందిన సుమారు 200 మంది వయోవృద్ధులు కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమాన్ని జిల్లా విభిన్న ప్రతిభావంతుల, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు వాడ్రేవు కామరాజు, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉమ్మడి కృష్ణాజిల్లా అధ్యక్షులు వేమూరి బాబూరావు, కార్యదర్శి మోతుకూరి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ ఉత్సవ్‌లో అధికారుల భాగస్వామ్యం అవసరం

ఎంపీ కేశినేని చిన్ని, కలెక్టర్ లక్ష్మీశ, డీఈఓ చంద్రకళను కలిసిన జిజ్ఞాస, విజయవాడ ఉత్సవ్ ప్రతినిధులు



విజయవాడ, మహానగర్

నగర చరిత్ర, సంస్కృతి, కళా వైభవాన్ని ప్రతిబింబించేలా నిర్వహిస్తున్న విజయవాడ ఉత్సవ్--2.0లో అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, యువతతో పాటు అన్ని వర్గాల ప్రజలు భాగస్వాములు కావాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. సొసైటీ ఫర్ వైబ్రెంట్ విజయవాడ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, పర్యాటక శాఖ సహకారంతో నిర్వహిస్తున్న విజయవాడ ఉత్సవ్‌లో భాగంగా కేశినేని ఫౌండేషన్, జిజ్ఞాస ఆర్ట్ వర్క్ ఆధ్వర్యంలో విద్యార్థులు, యువతలోని కళా, సృజనాత్మక ప్రతిభను వెలికితీసేలా వివిధ పోటీలు నిర్వహించేందుకు కార్యక్రమాలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలపై చర్చించేందుకు ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్. చంద్రకళలను జిజ్ఞాస, విజయవాడ ఉత్సవ్ ప్రతినిధులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఉత్సవ్‌లో విద్యార్థులు, యువతను విస్తృతంగా భాగస్వాములను చేయడం, పాఠశాలలు, కళాశాలల స్థాయిలో పోటీలను ప్రోత్సహించడం తదితర అంశాలపై చర్చించారు. విజయవాడ ఉత్సవ్ కేవలం సాంస్కృతిక కార్యక్రమంగా కాకుండా నగర ప్రజలందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చే ప్రజా ఉత్సవంగా నిలవాలని ప్రతినిధులు పేర్కొన్నారు. విద్యార్థులు, యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు నిర్వహించే పోటీలకు పాఠశాలలు, కళాశాలలు, విద్యాశాఖ అధికారులు సహకరించాలని కోరారు. ప్రతి రంగానికి చెందిన వారు ఉత్సవంలో భాగస్వాములు కావడం ద్వారా విజయవాడ ఉత్సవ్ మరింత విజయవంతమవుతుందని, ప్రజల భాగస్వామ్యంతో నగర సాంస్కృతిక వైభవాన్ని రాష్ట్రస్థాయిలో చాటిచెప్పే అవకాశం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు చెన్నుపాటి ఉషారాణి, దేవినేని అపర్ణ, మానస, జిజ్ఞాస టీం సభ్యులు గాయత్రి, వైష్ణవి, విజయవాడ ఉత్సవ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

విజయవాడ ఉత్సవ్.. ప్రతి ఒక్కరిదీ





- సామాజిక, సాంస్కృతిక ఐక్యతను ప్రతిబింబించేలా ఉత్సవ్ నిర్వహణ
- విజయవాడ ఉత్సవ్‌లో అన్ని వర్గాల భాగస్వామ్యం అవసరం
- నగర చరిత్ర, సంస్కృతి, కళలు, సంప్రదాయాలను ప్రపంచానికి చాటిచెప్పేలా ఉత్సవం
- లారీ ఓనర్స్, జైన్, మార్వాడి, నగరాల సంఘాల ప్రతినిధులతో ఎంపీ కేశినేని చిన్ని భేటీ

విజయవాడ, మహానగర్

నగర చరిత్ర, సంస్కృతి, కళలు, సంప్రదాయాలను ప్రపంచానికి చాటిచెప్పే ఉద్దేశంతో నిర్వహిస్తున్న విజయవాడ ఉత్సవ్ 2.0ను విజయవంతం చేసేందుకు నగరంలోని అన్ని రంగాలు, అన్ని వర్గాల ప్రజల భాగస్వామ్యం అవసరమని ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. ఉత్సవ్ నిర్వహణలో భాగంగా లారీ ఓనర్స్ అసోసియేషన్, జైన్ సంఘం, మార్వాడి సంఘం, నగరాల సంఘం ప్రతినిధులతో ఎంపీ ప్రత్యేకంగా సమావేశమై ప్రజల భాగస్వామ్యం, వివిధ వర్గాలను కార్యక్రమాల్లో భాగస్వాములను చేయడం తదితర అంశాలపై చర్చించారు. విజయవాడ ఉత్సవ్ ఒక సంస్థకు, ఒక వర్గానికి లేదా ఒక ప్రాంతానికి పరిమితమైన కార్యక్రమం కాదని, నగర ప్రజలందరి ఉత్సవమని చిన్ని స్పష్టం చేశారు. నగర ఆర్థిక కార్యకలాపాలు, సరకు రవాణా, వ్యాపార రంగాల అభివృద్ధిలో లారీ యజమానులు, డ్రైవర్లు, రవాణా రంగ కార్మికుల పాత్ర కీలకమని పేర్కొంటూ ఉత్సవ్‌లో రవాణా రంగం తరపున భాగస్వామ్యం కావాలని కోరారు. జైన్, మార్వాడి సమాజాలు వాణిజ్యం, సేవలు, విద్య, సామాజిక సేవ, దాతృత్వ కార్యక్రమాల్లో అందిస్తున్న సహకారాన్ని ప్రస్తావించారు. నగరంలోని వివిధ సామాజిక వర్గాల మధ్య సమన్వయం, సాంస్కృతిక భాగస్వామ్యం, సామాజిక ఐక్యతను పెంపొందించేలా ఉత్సవ్‌ను నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. గత ఏడాది ప్రజల భాగస్వామ్యంతో ఉత్సవ్‌ను విజయవంతంగా నిర్వహించామని, ఈసారి మరింత విస్తృత స్థాయిలో ప్రతి వర్గాన్ని భాగస్వామ్యం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ప్రతి కుటుంబం, వ్యాపారి, సంఘం, వర్గం ఉత్సవంలో భాగస్వామి కావాలని, అందరి సహకారంతో విజయవాడ ప్రత్యేకతను దేశవ్యాప్తంగా చాటిచెప్పాలని ఎంపీ చిన్ని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆయా సంఘాల ప్రతినిధులు, నాయకులు, ముఖ్య నేతలు పాల్గొన్నారు.

యూపీలో ఎస్పీ రథయాత్ర

న్యూఢిల్లీ

ఎన్నికలంటే అన్ని పార్టీలూ ఏదో ఒక యాత్ర చేపడతాయి. అది పాదయాత్రా? బస్సు యాత్రా? రథ యాత్రా? ఇలా రకరకాల యాత్రలను నిర్వహిస్తూ, ప్రజలకు దగ్గరవ్వడానికి ప్రయత్నాలు చేస్తారు. ఇది కలిసొస్తుంది కూడా. చాలా మంది నేతలు ఈ యాత్రలతో అత్యంత కీలకమైన పదవులను పొందగలిగారు కూడా.ఇప్పుడు ఇదే కోవలో సమాజ్ వాదీ పార్టీ అధినేత, మాజీ సీఎం అఖిలేష్ యాదవ్ కూడా వచ్చి చేరారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని, లక్నో నుంచి రాయ్‌బరేలీ వరకు 'ఖఆం రథ యాత్ర' ప్రచారాన్ని ప్రారంభించారు. 2027 ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల కోసం చేపట్టిన ఈ యాత్రలో భాగంగా, పార్టీ కార్యకర్తలతో కూడిన ఎరుపు రంగు బస్సులు గురువారం రాష్ట్ర రాజధాని నుంచి బయలుదేరాయి. వెనుకబడిన వర్గాలు, దళితులు మరియు మైనారిటీల (పిచ్‌డా, దళిత్, అల్పసంఖ్యాక్) కూటమిపై దృష్టి సారిస్తూ, మధ్య ఉత్తరప్రదేశ్‌లో సమాజ్‌వాదీ పార్టీ చేపట్టిన విస్తృత ప్రచారంలో భాగంగా ఈ 'ఖఆం రథ' యాత్రను నిర్వహిస్తున్నారు.దీనిని అఖిలేష్ యాదవ్ ప్రగతిశీల, సానుకూల దృక్పథం కలిగిన కూటమిగా అభివర్ణించారు.ఏ వర్గాలనైతే దృష్టిలో పెట్టుకొని అఖిలేష్ రథయాత్రను ప్రారంభించారో, అవే వర్గాలు గత ఎన్నికల్లో బీజేపీకి గంపగుత్తగా మద్దతిచ్చాయి. అందులో కొన్ని ఎంఐఎంకి మద్దతిచ్చాయి. ఈ సారి వాటిని చీల్చాలని అఖిలేష్ ఓ వ్యూహం కూడా వేసినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈ రథ యాత్రకు అఖిలేష్ అచ్చు అలాంటి పేరే పెట్టారు కూడా. పిచ్‌డా, దళిత్, అల్పసంఖ్యాక్ అని రథయాత్ర పేరు.అంతేకాకుండా ఒక్క రథయాత్రతో మూడు లక్ష్యాలను సాధించాలని అఖిలేష్ లక్ష్యంగా పెట్టుకున్నారు. కుల ప్రాతిపదికన ప్రజలను సమీకరించడం, ప్రెషర్ పాలిటిక్స్ ను తెరపైకి తేవడం రెండోది, ఎన్నికల కోసం పార్టీ శ్రేణులను సమాయత్తం చేయడం. ఈ మూడు లక్ష్యాల కోసం ఈ యాత్రను చేపడుతున్నారు.రాహుల్ గాంధీ పార్లమెంటరీ నియోజకవర్గమైన రాయ్‌బరేలీకి అఖిలేష్ 'ఖఆం రథం' రాకపై వివిధ రాజకీయ విశ్లేషణలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు, లోక్‌సభ ఎన్నికల మాదిరిగానే అసెంబ్లీ ఎన్నికల్లోనూ 'ఇండియా' కూటమి పటిష్టంగా కొనసాగుతుందని అఖిలేష్ యాదవ్ స్పష్టం చేస్తున్నారు. ఈ కూటమిలో సీట్ల పంపకాలకు సంబంధించి ఇరు పార్టీల నాయకులు ప్రకటనలు చేస్తున్నారు.రాహుల్ గాంధీ రాయ్‌బరేలీ ఎంపీ అయినప్పటికీ, 1999 నుండి కాంగ్రెస్ పార్టీ ఈ స్థానాన్ని నిరంతరాయంగా తన ఆధీనంలో ఉంచుకుంటూ వస్తోందన్న విషయాన్ని గమనించాలి. అయితే, ఆ ప్రాంతంలో పార్టీకి ఒక్క అసెంబ్లీ స్థానం కూడా లేదు. రాయ్‌బరేలీలో మొత్తం ఆరు అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి

ఘనంగా మారంరెడ్డి శ్రీధర్ జన్మదిన వేడుకలు



గూడూరు, మహానగర్

తెలుగుదేశం పార్టీ కోట మండల రైతు అధ్యక్షుడు మారం రెడ్డి శ్రీధర్ జన్మదిన వేడుకలను గూడూరులోని టీడీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ సమక్షంలో పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య శ్రీధర్ కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్‌తో పాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలు మారం రెడ్డి శ్రీధర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కోట మండలంలో ప్రజలతో మమేకమై పార్టీ బలోపేతానికి శ్రీధర్ తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్నారని నాయకులు పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన చురుకైన పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. శ్రీధర్ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవిస్తూ మరిన్ని విజయాలు సాధించాలని ఎమ్మెల్యే, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆకాంక్షించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఒత్తిడికి మానసిక దృఢత్వంతో చెక్

అవగాహన, ఆచరణలతో ఒత్తిడి దూరం

విజయవంతంగా 18వ స్ట్రెస్ మేనేజ్‌మెంట్ కార్యక్రమం

జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



విజయవాడ, మహానగర్

ఉద్యోగ విధులు, కుటుంబ బాధ్యతలు తదితర కారణాలతో ఏర్పడే ఒత్తిడిని గుర్తించి, సమర్థవంతంగా నియంత్రించుకునే నైపుణ్యాలను ప్రతిఒక్కరూ అలవర్చుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. మానసిక దృఢత్వంతో ఒత్తిడికి చెక్ పెట్టొచ్చని పేర్కొన్నారు. గురువారం ఆకర్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో కలెక్టర్ క్యాంపు కార్యాలయ సమావేశ మందిరంలో ప్రభుత్వ ఉద్యోగులకు జరిగిన 18వ స్ట్రెస్ మేనేజ్‌మెంట్ కార్యక్రమానికి కలెక్టర్ హాజరయ్యారు. నాగార్జున యూనివర్సిటీ ప్రొఫెసర్ డా. విమల ముఖ్య వక్తగా పాల్గొని మాట్లాడుతూ జీవితంలో ఒత్తిడి సహజమేనని.. ఉద్యోగం, కుటుంబం, పిల్లలు, భార్యాభర్తల సంబంధాలు వంటి వివిధ సందర్భాల్లో ఒత్తిడి ఏర్పడవచ్చని తెలిపారు. ముందుగా ఒత్తిడి అంటే ఏమిటి, అది మనపై ఎలాంటి ప్రభావం చూపుతుందనే విషయాన్ని ప్రతిఒక్కరూ అర్థం చేసుకోవాలని సూచించారు. సమయ పాలన, ప్రవర్తనలో మార్పు, సంబంధాల నిర్వహణ వంటి అంశాలపై దృష్టిసారించడం ద్వారా ఒత్తిడిని సమర్థవంతంగా నియంత్రించుకోవచ్చని వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆకర్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్ట్రెస్ మేనేజ్‌మెంట్ కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా అనేక మంది ఉద్యోగులు ప్రయోజనం పొందుతున్నారని, సిబ్బంది నుంచి మంచి స్పందన లభిస్తోందని పేర్కొన్నారు. ఉద్యోగుల మానసిక ఆరోగ్యం, ఒత్తిడి నియంత్రణకు ఇటువంటి అవగాహనా కార్యక్రమాలు ఉపయోగకరంగా ఉంటాయని, భవిష్యత్తులోనూ ఇలాంటి కార్యక్రమాల నిర్వహణకు జిల్లా యంత్రాంగం తరపున అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. సైకాలజిస్ట్ డా. టి.ఎస్.రావు, ఆకర్ష ఫౌండేషన్ చైర్మన్ డా. గర్రె శంకరరావు మాట్లాడుతూ ఒత్తిడి నిర్వహణతో పాటు మాదకద్రవ్యాల నిర్మూలన, వాటి వినియోగం నివారణపైనా ప్రభుత్వ శాఖలతో కలిసి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో సైకాలజిస్టులు శ్రీపతి జగదీష్, శామ్యూల్, డా. కృష్ణకుమారి, వేణుగోపాల్, ట్రైనీ సైకాలజిస్ట్ ఇందుమతి, కలెక్టరేట్ నోడల్ అధికారిణి జి.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం షెడ్యూల్‌లో మార్పు



విజయవాడ, మహానగర్

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చేపడుతున్న ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమానికి సంబంధించి సవరించిన షెడ్యూల్‌ను ఎన్నికల సంఘం ప్రకటించిందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.జి. లక్ష్మీశ తెలిపారు. ఎన్నికల సంఘం ఉత్తర్వుల ప్రకారం సవరించిన షెడ్యూల్‌లో భాగంగా క్లెయిమ్‌లు, అభ్యంతరాల నోటీసుల దశ, వాటి పరిష్కార ప్రక్రియ జూలై 31 నుంచి ఈ నెల 10 వరకు కొనసాగుతుందని తెలిపారు. అనంతరం తుది ఓటర్ల జాబితా ఈ నెల 16న ప్రచురించబడుతుందని పేర్కొన్నారు. సవరించిన షెడ్యూల్‌కు సంబంధించి జిల్లా స్థాయిలో సంబంధిత అధికారులు, సిబ్బందికి సమాచారం అందించి, ప్రజలకు విస్తృతంగా ప్రచారం కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అలాగే గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు కూడా సవరించిన షెడ్యూల్‌ను లిఖితపూర్వకంగా తెలియజేయనున్నట్లు పేర్కొన్నారు. ఓటర్ల జాబితాలో తమ పేరు, వివరాలను పరిశీలించుకోవాలని, ఏవైనా అభ్యంతరాలు లేదా సవరణలు అవసరమైతే నిర్ణీత గడువులోగా సంబంధిత ఎన్నికల అధికారులను సంప్రదించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.జి. లక్ష్మీశ ప్రజలకు సూచించారు.

మద్యం దుకాణాల దరఖాస్తుల గడువు మరో మూడు రోజులు పొడిగింపు

అమరావతి, మహానగర్:

రాష్ట్రంలో 2026--27 ఎక్సైజ్ పాలసీ ప్రకారం 807 ఏ4 మద్యం దుకాణాల తాజా కేటాయింపునకు దరఖాస్తుల స్వీకరణ గడువును ప్రభుత్వం మరో మూడు రోజులు పొడిగించింది. దరఖాస్తుదారులకు అదనపు అవకాశం కల్పిస్తూ అక్టోబర్ 6 అర్ధరాత్రి 12 గంటల వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు అబ్కారీ, మద్య నిషేధ శాఖ కమిషనర్ చామకూరి శ్రీధర్ తెలిపారు. అక్టోబర్ 7న దరఖాస్తులను పరిశీలించి, అర్హత కలిగిన దుకాణాలకు అక్టోబర్ 8న డ్రా ఆఫ్ లాట్స్ నిర్వహించి లైసెన్సులు కేటాయించనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా తాజా కేటాయింపుల కోసం గుర్తించిన 807 ఏ4 దుకాణాల్లో 799 ఓపెన్ కేటగిరీ, 8 రిజర్వుడ్ కేటగిరీ దుకాణాలు ఉన్నాయని తెలిపారు. పునరుద్ధరణ జరగని లేదా ప్రస్తుతం పనిచేయని దుకాణాల స్థానంలో ఈ తాజా కేటాయింపులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. 21 సంవత్సరాలు పైబడిన, నిబంధనల ప్రకారం అనర్హత లేని వ్యక్తులు దరఖాస్తు చేసుకోవచ్చని, ఒక వ్యక్తి ఎన్ని దుకాణాలకైనా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. ప్రతి దుకాణానికి ఎన్ని దరఖాస్తులైనా సమర్పించవచ్చని, ఒక్కో దరఖాస్తుకు రూ.3 లక్షల నాన్‌రిఫండబుల్ అప్లికేషన్ ఫీజుతో పాటు రూ.1,000 ప్రాసెసింగ్ ఫీజు చెల్లించాల్సి ఉంటుందని వివరించారు. అర్హత కలిగిన దరఖాస్తుదారులు నోటిఫికేషన్‌లో పేర్కొన్న విధంగా ఆన్‌లైన్, హైబ్రిడ్ లేదా ఆఫ్‌లైన్ విధానాల్లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఎంపికైన దరఖాస్తుదారులు నిర్దేశిత చట్టపరమైన, నియంత్రణ నిబంధనలు పూర్తి చేసిన అనంతరం ఏ4 లైసెన్స్ పొందాల్సి ఉంటుందని, దుకాణాన్ని ఏర్పాటు చేసి నిర్వహించేందుకు పెర్మిట్ రూమ్ లైసెన్స్ కూడా తప్పనిసరిగా పొందాలని కమిషనర్ తెలిపారు.



టాలీవుడ్ మూవీ కుకూన్స్.. పోస్టర్ రిలీజ్

జగన్ జోగిరాజ్, సాగర్ కిరణ్, వికాస్ చైతన్య, సంగన డుగ్గు, సురభి దీప్తి, దీప్తి పద్మనిమ్మనగోటి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా “కుకూన్స్”. ఈ చిత్రాన్ని న్యూ వేవ్ పిక్చర్స్, ఎం ఆర్ట్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్స్‌పై సుకేశ్ పొట్ల, మమత రెడ్డి కాసం, మహేశ్ గౌరి నిర్మిస్తున్నారు. ఈ సినిమాకు మహేశ్ గౌరి దర్శకత్వం వహిస్తున్నారు . ఈ మూవీని యూత్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. తాజాగా ఈ మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు మేకర్స్. డైరెక్టర్ అనిల్ రావిపూడి చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా అనిల్ రావిపూడి మాట్లాడుతూ..’కుకూన్స్ సినిమా పోస్టర్ రిలీజ్ చేయడం హ్యాపీగా ఉంది. ఈ పోస్టర్ కొత్తగా ఆకట్టుకుంది. డైరెక్టర్ మహేశ్ గౌరి సరికొత్త ఆలోచనలు ఈ పోస్టర్‌లో కనిపిస్తున్నాయి. టైటిల్ కూడా చాలా బాగుంది. ఈ సినిమాలో వన్ ఆఫ్ ది లీడ్ రోల్ చేసిన వికాస్ గతంలో డ్రామా జూనియర్స్ ప్రోగ్రాంకు మెంటార్‌గా పనిచేశారు. ఇప్పుడీ చిత్రంతో నటుడిగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. జగన్, సాగర్, వికాస్‌తో పాటు మిగతా టీమ్ అందరికీ నా బెస్ట్ విషెస్’ తెలిపారు. ఈ సినిమాకు బీఎన్ ఆదిత్య సంగీతమందిస్తున్నారు.

రవితేజ-వివేక్ ఆత్రేయ కాంబినేషన్‌లో రానున్న చిత్రం.. ఆ టైటిల్ ఫిక్స్ చేశారంటూ ప్రచారం!



మాస్ మహారాజ రవితేజ వరుస సినిమాలతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు. ఇటీవల ఆయన నటించిన ‘ఇరుముడి’ సినిమాతో భారీ విజయాన్ని అందుకోవడంతో మరోసారి ఫుల్ ఫామ్‌లోకి వచ్చారు. ఈ విజయంతో రవితేజ తదుపరి సినిమాలపై ప్రేక్షకుల్లో, అభిమానుల్లో ఆసక్తి మరింత పెరిగింది. ముఖ్యంగా ఆయన లైనప్‌లో ఉన్న యువ దర్శకుల సినిమాలపై ఇప్పుడు ఇండస్ట్రీలోనూ చర్చ జరుగుతోంది.రవితేజ చేయబోయే సినిమాల జాబితాలో దర్శకుడు వివేక్ ఆత్రేయ ప్రాజెక్ట్ కూడా ఉన్న విషయం తెలిసిందే. విభిన్నమైన కథలను తనదైన శైలిలో తెరకెక్కించే దర్శకుడిగా గుర్తింపు తెచ్చుకున్న వివేక్ ఆత్రేయ.. ఈసారి రవితేజతో ఓ ఆసక్తికరమైన కథను సిద్ధం చేసినట్టు తెలుస్తోంది. రవితేజ--వివేక్ ఆత్రేయ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న ఈ సినిమా హారర్ కామెడీ థ్రిల్లర్‌గా ఉండనున్నట్టు సమాచారం. రవితేజ మాస్ ఇమేజ్‌కు, వివేక్ ఆత్రేయ టేకింగ్‌కు భిన్నమైన కథనం తోడైతే సినిమా ఆసక్తికరంగా ఉండొచ్చనే అంచనాలు ఇప్పటికే మొదలయ్యాయి.ఈ సినిమాకు సంబంధించి మరో ఆసక్తికరమైన విషయం ఇప్పుడు సినీ వర్గాల్లో చక్కర్లు కొడుతోంది. ఈ హారర్ ఎంటర్‌టైనర్‌కు ‘తులా భారం’ అనే టైటిల్‌ను మేకర్స్ పరిశీలించి, ఖరారు చేసినట్టు తెలుస్తోంది. అయితే ఈ టైటిల్‌పై చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇప్పటికే దర్శకుడు వివేక్ ఆత్రేయ ఈ సినిమా స్క్రిప్ట్ వర్క్‌ను పూర్తి చేసినట్టు సమాచారం. కథ, కథనంపై పూర్తి క్లారిటీతో ఉన్న దర్శకుడు.. త్వరలోనే ఈ ప్రాజెక్ట్‌ను సెట్స్‌పైకి తీసుకెళ్లేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు తెలుస్తోంది. అన్నీ అనుకున్నట్టుగా జరిగితే దసరా సమయానికి ఈ సినిమా షూటింగ్ ప్రారంభమయ్యే అవకాశం ఉందని సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. అయితే షూటింగ్ ప్రారంభ తేదీ, ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణులు, నిర్మాణ సంస్థ వంటి వివరాలపై ఇంకా అధికారిక సమాచారం వెలువడాల్సి ఉంది. రవితేజ ఇప్పటివరకు మాస్, యాక్షన్, కామెడీతో పాటు విభిన్నమైన కథల్లోనూ నటించారు. ఇప్పుడు వివేక్ ఆత్రేయతో చేయబోయే సినిమా హారర్ కామెడీ థ్రిల్లర్ కావడం ఆసక్తిని పెంచుతోంది. ఈ జానర్‌లో రవితేజ కామెడీ టైమింగ్, మాస్ ఎనర్జీని దర్శకుడు వివేక్ ఆత్రేయ ఎలా ఉపయోగించుకోబోతున్నారనేది ఆసక్తికరంగా మారింది.ప్రస్తుతం ‘తులా భారం’ అనే టైటిల్‌కు సంబంధించిన వార్త సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారుతోంది.



ఓటీటీలోకి సుమంత్ మహేంద్రగిరి వారాహి

లటాలీవుడ్ ప్రయోగాత్మక నటుడిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న హీరో సుమంత్, సెకండ్ ఇన్నింగ్స్‌లో విభిన్న కథాంశాలతో దూసుకుపోతున్నారు. ఈ క్రమంలోనే ఆయన ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం ‘మహేంద్రగిరి వారాహి’ ఇప్పుడు డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌పై ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. సంతోష్ జాగర్లపూడి దర్శకత్వంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిన ఈ డివోషనల్ సస్పెన్స్ థ్రిల్లర్ సినిమా థియేటర్లలో డీసెంట్ రన్‌ను పూర్తి చేసుకుంది. బాక్సాఫీస్ వద్ద పలకరించిన ఈ సినిమా తాజాగా ఓటీటీ రిలీజ్ డేట్‌ను ఫిక్స్ చేసుకుని డిజిటల్ ప్రేక్షకులను పలకరించేందుకు వస్తోంది. ప్రముఖ ఓటీటీ దిగ్గజం అమెజాన్ ప్రైమ్ వీడియో ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను దక్కించుకోగా, రేపు అక్టోబర్ 2వ తేదీ నుంచి ఈ చిత్రం ఆన్‌లైన్‌లో అందుబాటులోకి రానున్నట్లు అధికారికంగా కన్ఫర్మ్ చేశారు. ఈ సినిమాలో సుమంత్ సరసన టాలెంటెడ్ నటి ఐశ్వర్య రాజేష్ కథానాయికగా నటించగా, ‘టిల్లు’ ఫేమ్ సిద్ధు జొన్నలగడ్డ సైతం కీలక పాత్రలో కనిపించి సినిమాపై ఆసక్తిని పెంచారు. బ్రిడ్జ్ ఫిలిమ్స్ మరియు రాజా శ్యామల ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్లపై నిర్మితమైన ఈ చిత్రం, కేవలం తెలుగులోనే కాకుండా పలు పాన్ ఇండియా భాషల్లో ఏకకాలంలో స్ట్రీమింగ్ కానుంది. థియేటర్లలో ఈ సినిమాను చూడలేకపోయిన ప్రేక్షకులు లేదా ఓటీటీలో కొత్త సినిమాల కోసం ఎదురుచూసే సినీ ప్రియులు రేపటి నుంచి అమెజాన్ ప్రైమ్ వేదికగా ఈ డివోషనల్ థ్రిల్లర్ అనుభూతిని ఆస్వాదించవచ్చు.

PRINTED AND PUBLISHED BY MUPPIRISETTY JAGADEESH, On behalf of CATERWEALTH MEDIA LLP, PRINTED at M/S. SREE SESHASAI ENTERPRISES, D.NO. NEW. 3-88, OLD. 3-22, GOSALA, CHANDRA THEATER ROAD, PENAMALURU-521151, KRISHNA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT CATERWEALTH MEDIA LLP, 3RD FLOOR, 59-12-9A, FIRST LINE, GAYATHRI NAGAR, VIJAYAWADA, NTR DISTRICT, ANDHRA PRADESH. EDITOR: MUPPIRISETTY JAGADEESH. RNI REGD NO. APTEL/2016/70247, Email I D : mahanagarap@gmail.com Phone : 9044417999